మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

శుక్రవారం 27, సెప్టెంబరు 2024

బాధ్యతతో ప్రజా సమస్యలు పరిష్కరించి రుణం తీర్చుకుంటా..

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురువారం ఉదయం ఎం ఆర్ పల్లి సర్కిల్ లో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన జరిగింది. ఏడు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమం ముగిసింది. వంద రోజుల ఎన్డీఏ పాలనలో అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా వేదిక పేరిట ఇది మంచి ప్రభుత్వం ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. తిరుపతిలో మొదటి సమావేశం ఈనెల 20వ తేది జీవకోనలో ప్రారంభం కాగా చివరిది ఎం ఆర్ పల్లి వద్ద ముగిసింది.కాగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వంద రోజుల్లో ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం అమలు చేసిన ఎన్నికల హామీలను ప్రజలకు వివరించినట్లు చెప్పారు. 50 డివిజన్లలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించినున్నట్లు ఆయన తెలిపారు. భారీ మెజార్టీతో గెలిపించిన తిరుపతి వాసుల సమస్యలను బాధ్యతతో పనిచేసే రుణం తీర్చుకుంటానని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ప్రధాని మోది సహకారంతో నడిపిస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారకను వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్ లను పునః ప్రారంభించిందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆయన చెప్పారు. డివిజన్లలో విధి లైట్స్, డ్రైనేజీ కాలవల్లో పూడిక తీయడం, తాగునీరు సక్రమంగా అందించడం త్వరితగతిన చేస్తామని ఆయన తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మూడు పథకాలను అమలు చేసినట్లు కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రాధాన్యతీస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 28న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తిరుపతి రాక!

తిరుపతి, సెప్టెంబర్ 26 : భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ధనంజయ వై. చంద్రచూడ్ గారు ఈ నెల సెప్టెంబర్ 28,29 తేదీలలో తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత ప్రధాన న్యాయమూర్తి గారు ఈ నెల 28న శనివారం సాయంత్రం 5:30 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకొని రాత్రి బస చేసి మరుసటి దినం సెప్టెంబర్29న ఆదివారం ఉదయం 8:15 గంటలకు తిరుమల చేరుకొని, తిరుమల శ్రీవారిని దర్శించుకొని తిరుమల నుండి బయలుదేరి తిరుపతి చేరుకొని స్వల్ప విశ్రాంతి అనంతరం మధ్యాహ్నం 2:35 గంటలకు తిరుపతి విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణం కానున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

565 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ

జిల్లా కలెక్టర్,కడ పిడి చేతుల మీదుగా అందజేత

కుప్పం ,సెప్టెంబర్ 26 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం లో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి ఆగస్టు 24 నుండి సెప్టెంబర్ 3వ తేదీ వరకు నియోజక వర్గం లో క్యాంపులను నిర్వహించారు జిల్లా యంత్రాంగం.ఇందులో భాగంగా కంటి సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయుట కు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం కుప్పం మున్సిపల్ కార్యాలయంలో దాదాపు 565 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు..కడ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ చేతుల మీదుగా ఉచితంగా కంటి అద్దాలు అందించారు.ఈ కార్యక్రమంలో కుప్పం ఆర్డీవో శ్రీనివాసరాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల స్థాపనతోనే

నిరుద్యోగ సమస్యకు పరిష్కారం

కేంద్ర ప్రభుత్వ పిఎంఈజిపి ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ మంజూరు

యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంఎస్ ఎంఈల అవగాహన సదస్సులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

వృత్తిలో ప్రావీణ్యం ఉన్న వారు ఒక క్లస్టర్ గా ఏర్పడి వ్యాపారం మొదలు పెడితే మరింత ఫలితాలు వస్తాయన్న అసిస్టెంట్ కలెక్టర్

బ్యాంకర్లు ఎం ఎస్ ఎం ఈ కింద ఉదారంగా రుణాలు ఇవ్వండి

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర కమిషన్ డైరెక్టర్

చిత్తూరు, సెప్టెంబర్ 26: సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల స్థాపనతోనే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.

గురువారం చిత్తూరు జిల్లా సచివాలయంలోని డి ఆర్ డి ఏ సమావేశ మందిరంలో పి ఎం ఈ జి పి పథకానికి సంబంధించి జిల్లా స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. ఉన్నత ఆశయంతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు చిత్తూరు ఎం పి తో పాటు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర కమిషన్ (కెజిఐసి) డైరెక్టర్ డా. ఎస్. గ్రీష్, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డి ఆర్ డి ఏ పి డి తులసి, ఎల్ డి ఎం హరీష్, తదితరులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు.ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య తీరాలంటే సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరగాలన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించడంతో పాటు రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎంఈజిపి కింద విరివిగా రుణాలు, సబ్సిడీ మంజూరు చేస్తున్నదని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .., అర్హులైన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయడంలో అలసత్వం వహిండం సరికాదని తప్పు బట్టారు.అదే సమయంలో లబ్ధిదారుల విషయంలో ఎస్బిఐ అనుసరిస్తున్న వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ను పేదలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కలను సాకారం చేయడంలో తమ వంతు కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆయన సూచించారు.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పై దృష్టి సారించాలన్నారు.ఆన్లైలోనే కాకుండా ఆఫ్ లైన్లో కూడా రుణాలను మంజూరు చేయించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. అదే సమయంలో పిఎంఈజిపి పథకానికి సంబంధించి విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. చదువుకున్న యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని మరికొందరికి ఉపాధి కల్పించవచ్చన్నారు. దీని ద్వారా జిల్లాలో నిరుద్యోగ సమస్యను తగ్గించవచ్చన్నారు. ఔత్సాహికులు వారి ప్రాజెక్టులు సిద్ధంగా ఉంటే త్వరితగతిన ఋణాలు మంజూరు చేయాలని ఎల్ డి ఎం కు సూచించారు. డిఆర్డిఏ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్ లో టమోటా ప్రొసెసింగ్ యూనిట్ లు, మామిడి గుజ్జు పరిశ్రమ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. పట్టుగూళ్ల పెంపకం, పాల డైరీ, పౌల్ట్రీ, హోటల్ ల ఏర్పాటుకు సంబంధించి

6 లో

కోలాహలంగా అజీజ్ నివాసం అజీజ్ కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు, అభిమానులు

నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నివాసం కోలాహలంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా నియమితులైన సందర్భంగా జిల్లా టిడిపి నేతలు, అధికారులు, అభిమానులు, అబ్దుల్ అజీజ్ కు ఆయన నివాసంలో గురువారం శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నేతలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ హైఫా, మైనారిటీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు, తదితరులు అబ్దుల్ అజీజ్ ను శాలువా పుష్పగుచ్ఛం తో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.

మంత్రి నారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన అబ్దుల్ అజీజ్

నెల్లూరు, మనం న్యూస్: ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా నియమితులైన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణను నుగురు వారం మర్యాద పూర్వకంగా కలిశారు.

పురపాలక సంఘం కమిషనర్ బాధ్యత స్వీకరణ

నాయుడుపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్: తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘం కమిషనర్ గా షేక్ ఫజులల్లా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఫజులల్లా నాయుడుపేట పురపాలక సంఘం కమిషనర్ గా ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ క్రమంలో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఫజులల్లా మాట్లాడుతూ పురపాలక సంఘంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. సిబ్బంది సమన్వయంతో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. అనంతరం పురపాలక సంఘం సిబ్బందితో సమావేశమై పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఫజులల్లాకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వెంకటగిరి పోలేరమ్మ జాతరలో వేమిరెడ్డి దంపతులు

మంత్రులు కందుల దుర్గేష్, ఆనం తో కలిసి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ దంపతులు

నెల్లూరు, మనం న్యూస్: దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన వెంకటగిరి శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర వైభవంగా జరుగుతోంది. గురువారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు వెంకటగిరిలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా నేతలకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్వాగతం పలికారు. రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ , దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి కందుల దుర్గేష్ పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని, నెల్లూరు, తిరుపతి జిల్లాలు అభివృద్ధిలో పోటీ పడాలని ఎంపీ వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు.

పోలీసు లాంఛనా లతో పార్వతమ్మ అంత్యక్రియలు

నెల్లూరు, మనం న్యూస్ : పోలీసు లాంఛనాలతో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు ఘనంగా ముగిశాయి. అనారోగ్య కారణాలతో చెన్నైలోని అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతూ ఈనెల 25వ తేదీ ఉదయం మాగుంట పార్వతమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. బుధ, గురువారాలు మాగుంట అభిమానులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల సందర్శనార్థం ఆమె పార్థివదేహాన్ని నగరంలోని మాగుంట లేఅవుట్‌లో గల ఆమె స్వగృహంలో ఉంచారు. పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. పార్వతమ్మ మరిది, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని, మాగుంట కుటుంబసభ్యులను పరామర్శించారు. మాగుంట పార్వతమ్మ సేవలను గుర్తుచేసుకున్నారు. మాగుంట పార్వతమ్మ పార్థివదేహాన్ని గురువారం సందర్శించిన వారిలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎంపీ పనబాకలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కరణం బలరాం, కంభంపాటి విజయరామిరెడ్డి, నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, సుళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ మాజీ చైర్మన్ వేనాటి రామచంద్రారెడ్డి పలువురు ప్రముఖులు ఉన్నారు.

పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నివాళులర్పించారు. ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో

ఆకట్టుకున్న వేస్ట్ టు ఆర్ట్ ప్రదర్శనలు

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేస్ట్ టు ఆర్ట్, వెస్ట్ టు వండర్ పోటీలకు విశేష స్పందన లభించింది. స్థానిక కచ్చపి ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని పనికిరాని వాటితో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛత ఐ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలు నిర్వహించామన్నారు. వేస్ట్ తగ్గించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. చెత్తను వేరు చేసి తమ సిబ్బందికి ఇస్తే వాటిని రిసైకిల్ చేసేందుకు వీలుంటుందని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు పూర్తిగా తగ్గించాలన్నారు. పిల్లలు ఎంతో వేస్ట్ తో ఉపయోగకరమైన వస్తువులు తయారు చేయడం అబ్బుర పరిచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డి. ఈ. విజయకుమార్, మహేష్,రాజు, సంజయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మస్తాన్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

కార్మికుల ఆరోగ్య పరిరక్షణ ముఖ్యం - కమిషనర్ ఎన్. మౌర్య

నగర పరిశుభ్రతకు అహర్నిశలు పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి, వారి ఆరోగ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ సహకరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఇండోర్ స్టేడియంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు, పిపిఈ కిట్లను ఎమ్మెల్యే, కమిషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరం పరిశుభ్రంగా ఉందంటే కారణం పారిశుద్ధ కార్మికుల నిరంతర కృషి అన్నారు. ఎవరూ చేయలేనటువంటి పనులను వారు మురుగు కాలువల్లో సైతం దిగి చేస్తున్నారని అన్నారు. అటువంటి వారే మనకు నిజమైన దేవుళ్ళతో సమానమని అన్నారు. వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రజలు చెత్త ఎక్కడబడితే అక్కడ పడేయకుండా మన ఇంటికి వచ్చిన నగర పాలక సంస్థ సిబ్బందికి అందించి నగర పరిశుభ్రతకు సహకరించాలని అన్నారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగర పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కూడా ఎంతో ముఖ్యమన్నారు. అందుకే వారికి రక్షణ కిట్లను, వారు అనారోగ్యం పాలు కాకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య పరీక్షల్లో పారిశుధ్య కార్మికులందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, జిల్లా వైద్య ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ శ్రీహరి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. సాగిన 3కె రన్...

ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి, కమిషనర్ మౌర్య

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన 3కె రన్ ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. ఈ 3కె రన్ ను గురువారం ఉదయం వివేకానంద కూడలి వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య జెండా ఊపి ప్రారంభించారు. వివేకానంద కూడలి నుండి ప్రారంభమైన టౌన్ క్లబ్, బాలాజీ కాలనీ మీదుగా ఎస్.వి.యూనివర్సిటీ వరకు ఈ 3కె రన్ పరుగు పందెంలో పెద్ద యువకులు, విద్యార్థులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కోసం స్వచ్ఛత హి సేవ లో భాగంగా గత పది రోజులుగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. స్వచ్ఛ భారత్ ప్రధాని నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన గొప్ప పథకం అన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో ఇల్లు, పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. ప్రజలు కూడళ్ళలో, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. యువత పరిశుభ్రతపై తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. పరిశుభ్ర నగరంగా తిరుపతిని దేశంలో నెంబర్ వన్ గా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు చెత్త పన్ను ను రద్దు చేశారని అన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పరిశుభ్రత పై ప్రజలందరికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ 17 నుండి గాంధీ జయంతి వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ఉంటుందని అన్నారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కోసం పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. వేస్ట్ టు వండర్ పోటీలు, పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణ, పి.పి.ఈ కిట్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 1వ తేదిన పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. మ్యాప్ మై ఇండియా యాప్ ను ప్రజలందరూ డౌన్లోడ్ చేసుకుని పారిశుద్ధ్య సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. 3కె రన్ పురుషుల విభాగంలో హేమంత్ కుమార్, సాంసన్, సాయి కృష్ణ, మొదటి, రెండవ, మూడవ స్థానంలో నిలిచారు. మహిళా విభాగంలో గౌతమి, చౌడేశ్వరి, బబిత మొదటి, రెండవ, మూడవ స్థానంలో నిలిచారు. పిల్లల విభాగంలో దానిష్, ప్రదీప్ కుమార్ లు మొదటి, రెండవ స్థానాల్లో నిలిచారు. గెలుపొందిన వారికి అక్టోబర్ 2న జరిగే కార్యక్రమం లో నగదు బహుమతులు అందిస్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, సెట్విన్ సి ఈ ఓ మురళీకృష్ణ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ మేనేజర్ సయ్యద్, శానిటరీ సువర్ వైజర్ చెంచయ్య, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

జగన్... డిక్లరేషన్ లేకుంటే అడ్డుకుంటాం..!

క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్

చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 26మనం న్యూస్ : జగన్ మోహన్ రెడ్డి డిక్లరేషన్ ఇవ్వకుండా తిరుమల పర్యటనకు వస్తే మాత్రం కూటమి శ్రేణులుగా అడ్డుకుంటామని చిన్నగొట్టిగల్లు మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ పేర్కొన్నారు. గురువారం క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కొట్టే శివకుమార్ మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదంగా భావించే లడ్డుకు వందల ఏళ్ల చరిత్ర ఉన్నదని అలాంటి లడ్డును కూడా కల్తీ నెయ్యి తో అపవిత్రం చేసారని దుయ్యబట్టారు. గత వైసిపి పాలనలో తిరుమలను అన్ని రకాలుగా భ్రష్టు పట్టించారని విమర్శలు చేసారు.ప్రధానంగా లడ్డు తయారీలో జంతువుల కొవ్వును ఉపయోగించి తయారు చేశారన్నారు . దీన్ని కూటమి ప్రభుత్వం ఆధారాలతో సహా బయట పెట్టిందన్నారు . అయితే చేసిన తప్పుకు జగన్మోహన్ రెడ్డి పశ్చాత్తాప పడకుండా ఎదురు దాడికి దిగుతున్నాడన్నారు.అలాగే వారి పార్టీ నాయకులు కూడా ఆయనకు వంత పాడుతున్నారన్నారు.హిందువులుగా ఉండి పర మతస్తుడైన జగన్ కు మద్దతు పలకడం హే యమైన చర్యఅన్నారు.జగన్ సీఎం అయిన తర్వాత హిందూ ఆలయాలపై అనేక సార్లు దాడులు జరిగాయన్నారు.దేవుడి రథాలను తగులు పెట్టారని,బ్రాహ్మణులపై దాడులు చేశారని వీటన్నిటికీ పరాకాష్టగా హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుమలను అపవిత్రం చేశారని తీవ్రంగా విమర్శలు చేసారు... దీనిని హిందువులు క్షమించరన్నారు ..శ్రీ వెంకటేశ్వర స్వామి ఆగ్రహానికి జగన్ రెడ్డి ఆయన పరివారం గురికాక తప్పదన్నారు .జగన్ రెడ్డి తిరుమలకు పరిహారం కోసం వస్తున్నారని ప్రకటించారు..అయితే ఐదేళ్లు హిందువులపై,హిందూ ఆలయాలపై జరిగిన దాడులపై ఏనాడు పెదవి విప్పని జగన్ రెడ్డి ఈరోజు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం క్షమించరానిదన్నారు. జగన్ మోహన్ రెడ్డి డిక్లరేషన్ ఇచ్చి తిరుమలలో అడుగు పెట్టాలని లేకుంటే అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో మోహన్ రెడ్డి, కృష్ణమూర్తి, లోకనాధం,చోటా మస్తాన్,భావాజాన్, రఫీ, యర్రయ్య నాయుడు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

పేదలకు మంచి చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రంలో పాలన సాగిస్తున్నది జవాబుదారీ ప్రభుత్వం - ఇది మంచి ప్రభుత్వం..

కుప్పం సెప్టెంబర్ 26 మనం న్యూస్: గుడిపల్లి మండలం సంబంధించి ఓ ఎన్ కొత్తూరులో రాష్ట్రంలో పేదలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం" అనే నాయకులు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు గత వైసీపీ ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను రూ.3వేలు నుంచి ఒకేసారి రూ.4వేలులకు పెంచి అత్యంత సాహోపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టి. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16 వేల 437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా "అన్న క్యాంటీన్" లకు ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని అన్న క్యాంటీన్ కూడా ప్రారంభించామని

వైసీపీ పాలనలో గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వమన్నారు.

విజయవాడ వరదల్లో ప్రజలకు సహాయక సేవలు అందించి అక్కడే ఉండి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు అప్పజెప్పిన బాధ్యతను ప్రజలకు దగ్గరుండి సేవలందించడం పట్ల ఆయన చేసిన సేవలను పలువురు అభినందించారు..

ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు రెవెన్యూ అధికారులు పాల్గొని ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

మెగా రక్త దాన శిబిరం

ప్రధాని శ్రీనరేంద్ర మోడీ గారి జన్మదిన సేవా కార్యక్రమాలలో భాగంగా భారతీయ జనతా పార్టీ BJYM స్టేట్ అధికార ప్రతినిధి మనోజ్ ,గూడూరు పట్టణ యువత అధ్యక్షులు శివ శంకర్ ఆధ్వర్యంలో ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీ నందు మెగా రక్త దాన శిబిరంను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపితిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప గారు పాల్గొని రక్తదానం చేసిన విద్యార్థులకు పండ్లు, జ్యూస్ ,సర్టిఫికెట్లను అందించారు. వీరితోపాటు గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి గారు, కిసాన్ మోర్చరాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర రెడ్డి గారు, గూడూరు కిసాన్ మోర్చా ఇంచార్జీ గాలి ప్రకాష్ నాయుడు గారు యువ మోర్చ కార్యకర్తలు, ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచి జరిగేది బాబు పాలనలోనే

ప్రధాన కార్యదర్శి మహేంద్ర రాయల్

చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 26 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగేదని చంద్రగిరి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మహేంద్ర రాయల్ అన్నారు. గురువారం మహేంద్ర రాయల్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు దేవరకొండ పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేంద్ర రాయల్ మాట్లాడుతూ అవ్వ తాతాలకు ఇచ్చే వృద్ధాప్య పెన్షన్లు నాలుగు వేలుగా, వికలాంగులకు 6000 గా ఇవ్వడం చంద్రబాబు ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. యువత ఎదురుచూస్తున్న ఉద్యోగ పరంపరలను మెగా డీఎస్సీ తో సాధ్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతభత్యాలను ప్రతినెల ఒకటో తేదీనే ఇవ్వడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం వంటి ఎన్నెన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం ఇది మంచి ప్రభుత్వం అనడానికి శుభ సూచకమన్నారు. ప్రజారంజకంగా కొనసాగుతున్న మంచి ప్రభుత్వానికి ప్రజలు నీరాజనాలతో మద్దతు తెలపడం చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రజ్ఞకు నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు గా కృషి చేస్తున్నారన్నారు.అనంతరం ఇంటింటా కరపత్రాలు లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మోహన్ రావు, నడిపన్నరెడ్డి శేఖర్,సతీష్, కేశవ, సాయి, రమణ,సాంబయ్య, మనోహర్ శివయ్య రెడ్డి బాబు చిన్నబ్బా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.?

సబ్సిడీ ధరలకు ఉలవలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

(వెదురుకుప్పం: మనం న్యూస్ సెప్టెంబర్ 27) వెదురు కుప్పం మండలం పెరుమాలపల్లి రైతు సేవా భవనం దగ్గర రైతులకు సబ్సిడీ ధరకు ఉలవలు పంపిణీ చేస్తున్న టిడిపి మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు స్థానిక మాజీ యం.పి.టి.సి మోహన్ మురళి, స్థానిక సర్పంచి శశి ఆనంద రెడ్డి ,సర్పంచి బాబు, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, రామకృష్ణారెడ్డి శ్రీనివాసులు వెంకటద్రినాయుడు,చెన్నకేశవరెడ్డి, తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

బాబు తోనే మహిళభివృద్ధి సాధ్యం: చల్లా రామచంద్ర రెడ్డి

మనం న్యూస్ : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పుంగనూరు టీడీపీ ఇంచార్జ్ చల్లా రామచంద్ర రెడ్డికి సదుంలో ఘన స్వాగతం లభించింది అనంతరం ఆయన ప్రసంగిస్తూ మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా అభివృద్ధి తమ పరమావధిగా భావించి ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు ముఖ్యంగా మహిళల అభివృద్ధికి తొడ్పాటును అందించిన వ్యక్తి మన ముఖ్య మంత్రి బాబుగారన్నారు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు ప్రతి ఒక్కరు ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అమరనాథ్, మహేశ్వరెడ్డి, పట్టాల కృష్ణ,వెంకట్రమణ రెడ్డి,గౌతమ్ రెడ్డి,పవన్ కుమార్,వసంత్ కుమార్, తిరుమలేష్, బాబు,అనిల్,పెద్ద సంఖ్యలో మహిళలు, కూటమీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఇది మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ

శాంతిపురం మండలం సెప్టెంబర్ 26 మనం న్యూస్: మండలంలోని చిన్నారి దొడ్డి గ్రామపంచాయతీలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సంబంధించిన కరపత్రాలు మరియు స్టిక్కర్లను స్థానిక టిడిపి నాయకులు అభిమానులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అందించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో వంద రోజులలో చేపట్టిన ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో రాష్ట్రం పూర్తిగా ప్రజా సంక్షేమం అభివృద్ధి జరగడానికి కూటమి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి పి వి నాగరాజు, చిన్నారిదొడ్డి పంచాయతీ సీనియర్ నాయకులు మాజీ టిడిపి ప్రెసిడెంట్ జి ఎస్ రఘుపతి, మండల బీసీ నాయకుడు శరన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కే సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చి పై సీతా లక్ష్మణ సమేత శ్రీరాముడు విహారం.

చంద్రగిరి సెప్టెంబర్ 26 మనం న్యూస్ : శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని గురువారం సాయంత్రం ఆలయ మాడ వీధుల్లో బంగారు తిరుచ్చి వాహనంపై సీతా లక్ష్మణ సమేత శ్రీరాముడు విహరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏ ఈ ఓ యమ్. గోపీనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ శ్రీ వల్లం శెట్టి రమేష్ బాబు, అర్చకులు : శ్రీదివి మురళి కృష్ణమాచార్యులు స్వామి, గోపాల్ బట్టాచర్యులు సంతాన కృష్ణన్ స్వామీ అధ్యాపక , డాక్టర్ ఇల్లందు లక్ష్మీ రాజేష్ స్వామీ పరిచారిక, నల్లురి విష్ణు మూర్తి స్వామీ పరిచారిక,సెక్యూరిటీ సిబ్బంది మంకు చిరంజీవి జమేధార్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కాణిపాకం

శ్రీ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రత్యేక ఉత్సవాలు భాగంగా ఈరోజు లి పూలంగి సేవ సందర్భంగా రాత్రి స్వామివారిని ఆలయంలోని కళ్యాణ వేదిక నందు ప్రత్యేక పూల అలంకరణలో ఉంజల్ సేవ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా కీ"శే రాజమాణిక్యం నాయుడు సన్స్ వేలూరు, రాధాకృష్ణ కాణిపాకం, వారు ఉభయదారులు నిర్వహిస్తారు.

టీటీడీకి డిక్లరేషన్ ఇవ్వకుంటే అలిపిరి వద్దే జగన్ను అడ్డుకుంటాం

శాంతి భద్రతల సమస్య సృష్టిస్తే జగన్ బాధ్యత వహించాలి.

వైఎస్ జగన్ కి అల్టిమేటం జారీ చేసిన భారతీయ జనతా పార్టీ.

తిరుపతి, సెప్టెంబర్ 26: అన్య మతస్తుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డి టీటీడీ నిబంధనల మేరకు డెక్లరేషన్ ఇచ్చి స్వామివారి దర్శనానికి రావాలని లేని పక్షంలో అలిపిరి వద్ద అడ్డుకుంటామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. శ్రీవారి లడ్డు నెయ్యి కల్తీ దుమారం రేగుతున్న నేపథ్యంలో ఈనెల 28న శనివారం శ్రీవారి దర్శనార్థం మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తున్నట్లు ప్రకటించడంపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకి

శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం



శ్రీ స్వామివారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ కనకదుర్గ ఇంద్రకీలాద్రి అమ్మవారి దేవస్థానం, విజయవాడ నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా పట్టు వస్త్రాలను సమర్పించిన దేవస్థానం ప్రధాన అర్చకులు దుర్గ ప్రసాద్ గారు, మరియు ఏఈఓ %దీ%. వెంకట్ రెడ్డి, వీరితోపాటు కాణిపాకం దేవస్థానం ఈవో శ్రీ గురుప్రసాద్ గారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో దుర్గ అమ్మవారి దసరా ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఈవో గారిని ఆహ్వాన పత్రిక అందజేసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించిన విజయవాడ ఆలయ అధికారులు, ఈ కార్యక్రమంలో ఏఈఓ లు ఎస్ వి కృష్ణారెడ్డి హరి, మాధవరెడ్డి సూపర్డెంట్లు వాసు కోదండ పని తదితరులు ఉన్నారు.

ప్రజా సేవే జీవిత పరమార్థం: ప్రిన్సిపాల్ నాగరాణి

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

విద్యార్థులు సమాజ సేవకు అంకితం కావాలంటూ పిలుపు

చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 26 మనం న్యూస్: ప్రజలకు సేవ చేయడంలోనే జీవిత పరమార్థం దాగి ఉందని చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాణి అన్నారు. గురువారం ప్రిన్సిపాల్ నాగరాణి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ 2024 లో భాగంగా స్వభావ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఇతరులకు సహాయపడే పరోపకార గుణాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఇతరుల కష్టాలను చూచి,వారికి సహాయపడినప్పుడే ఆ వ్యక్తిలో దాగి ఉన్న సేవా సుగుణం బయటపడుతుందన్నారు. విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. పర్యావరణాన్ని నాశనం చేసే కాలుష్య కారకాలైన వ్యర్థ పదార్థాలను తొలగించాలని కోరారు.వృక్షాలే మానవులకు పరోపకారాలని,అలాంటి చెట్లును నాటి,వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులకు దూరంగా ఉండగలుగుతామని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. సమాజ సేవకు అంకితం కావాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ రవీంద్ర, సునంద,హరి, మాల్ రెడ్డి ఆంజనేయులు, సుజాత, హేమలత పూర్ణచంద్రిక, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మహాసముద్రంలో .. ఘనంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

బూతు ఇన్చార్జి, టిడిపి నాయకులు జయరామరెడ్డి

బంగారుపాళ్యం, సెప్టెంబర్26. మనం న్యూస్ మండలంలోని మహాసముద్రం గ్రామపంచాయతీలో టిడిపి నాయకులు జయరామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు అభిమానులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అందించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో వంద రోజులలో చేపట్టిన ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో రాష్ట్రం పూర్తిగా ప్రజా సంక్షేమం అభివృద్ధి జరగడానికి కూటమి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ ఇన్చార్జి జయరాం రెడ్డి, టిడిపి నాయకులు రమేష్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, దుర్వాసులు రెడ్డి, శేఖర్ రెడ్డి, సేటు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బిందు,తుంపర్ల సేద్య పరికరాలను క్షేత్రస్థాయిలో అందించేందుకు చర్యలు చేపట్టండి..

జిల్లా కలెక్టర్

కుప్పం, సెప్టెంబర్ 26 మనం న్యూస్: తక్కువ నీటి తో ఎక్కువ సాగుకు అవకాశం గల బిందు తుంపర్ల సేద్య పరికరాలను క్షేత్రస్థాయి లో అందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఏపీఎంఐపీ అధికారులను ఆదేశించారు.గురువారం కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో బిందు తుంపర్ల సేద్య పరికరాల పంపిణీకి సంబంధించి కుప్పం నియోజకవర్గానికి నిర్దేశించిన లక్ష్యం సంబంధిత అంశాలపై కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తో కలిసి చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుప్పం నియోజకవర్గం నకు సంబంధించి3600 హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్య పరికరాలను అందించేందుకు రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం పరికరాల పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. ఇంక నూ అర్హత ఉన్న ప్రతి రైతు ను రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. సచివాలయం వారిగా ఆర్ ఎస్ కె పరిధి లోని వ్యవసాయ, ఉద్యానవన,పట్టు సహాయకులు రైతుల తో అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి వంద శాతం రైతులకు అంద జేసేందుకు చేయాలన్నారు. ప్రతిఫలంలో బిందు తుంపర్ల సేద్య పరికరాలను వినియోగించు కొనేలా అవగాహన ప్రధానమన్నారు ఈ సమావేశంలో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసరాజ్, ఏపీఎంఐపి పిడి బాల సుబ్రమణ్యం, వ్యవసాయ,ఉద్యాన వన శాఖల ఎడిలు కోటేశ్వరరావు, అన్నపూర్ణ సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమం

కుప్పం ఎంపీడి ఓ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్జిల్లా కలెక్టర్ తో పాటుకుప్పం ఆర్డీఓ శ్రీనివాస్ రాజు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నారు. ప్రజల నుండి అందుతున్న అర్జీలను సంబంధిత శాఖలకు ఎండార్స్మెంట్ ఇస్తూ పరిష్కరించాలని ఆదేశాలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమం లో వివిధ సంబంధిత శాఖల నియోజకవర్గ,మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో ప్రపంచంతో పోటీ పడదాం...

ప్రధాని మోదీ ఆశయ సాధన కోసం పాటుపడదాం..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం...

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తెరుగుదాం

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

పరిసరాల పరిశుభ్రతలో ప్రపంచంతో పోటీ పడదామని పిలుపునిచ్చారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు . దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధనకు పాటు పడుదామంటూ ఆయన నినదించారు.

చిత్తూరులోని మున్సిపల్ పార్కు కు సమీపంలోని రిలయన్స్ మార్ట్, గ్రీమ్స్ పేటలో.. మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, నెహ్రూ యువ కేంద్ర సంఘతన్ చిత్తూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "2024 స్వచ్ఛతా హి సేవా" "మేరా యువ భారత్" కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తో కలిసి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. నగరంలోని మున్సిపల్ పార్కు కు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు కార్యక్రమ నిర్వాహకులు ప్రదీప్ తన సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో "పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం.., ప్రకృతి పరిరక్షణకు పాటుపడదామంటూ" చిత్తూరు పౌరులతో ప్రతిజ్ఞ చేయించారు చిత్తూరు ఎంపీ. దగ్గుమళ్ళ ప్రసాదరావు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి మదిలోంచి ఆవిర్భవించిన సామాజిక కార్యక్రమమే.. 'స్వచ్ఛ భారత్" అన్నారు. మోడీజీ పిలుపుతో స్వచ్ఛత హి సేవా పేరుతో ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారని, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వామై.. పరిసరాల పరిశు భ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలియజేశారు.పరిసరాల పరిశుభ్రత అనే అంశం ప్రజల నుంచే ప్రారంభం కావాలని అప్పుడే.., ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు.అదే సమయంలో పారిశుద్ధ్యానికి పెద్ద పేట వేసేందుకు వీలవుతుందన్నారు. తద్వారా ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి కూడా ఇది బాటలు వేసేందుకు వీలవుతుందన్నారు.

చిత్తూరు శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ప్రజల నుంచే ప్రారంభం కావాలన్నారు. అప్పుడే.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి సార్థకత చేకూరుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే తాము ప్రభుత్వం, ప్రజల భాగస్వామ్యంతో పురాతన ప్రభుత్వ భవనాల మరమ్మత్తులకు శ్రీకారం చుట్టామన్నారు. స్వచ్ఛ చిత్తూరు లక్ష్యంగా తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర కార్పొరేషన్ మేయర్ అముద, టిడిపి సీనియర్ నేత గిర్వాణి చంద్ర ప్రకాష్, కార్పొరేటర్ అశోక్,బిజెపి నాయకులు చిట్టిబాబు, జగదీష్ నాయుడు, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, నెహ్రూ యువ కేంద్ర సంఘతన్ చిత్తూరు సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరంజండా ఊపి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు ప్రసాద రావు

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు.

(చిత్తూరు,సెప్టెంబర్26,మనం న్యూస్):-గురువారం ఉదయం 10 గంటలకు చిత్తూరు నగరంలోని గంగినేనిచెరువు వద్ద పార్కులో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వేచ్ఛ స్వాతంత్రం పరిశుభ్రమైన భారతదేశం గురించి కలలుగన్నారని తెలిపారు. వారి ఆశయ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛ పక్షోక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని తద్వారా స్వచ్ఛత, పరి శుభ్రత పనులు జరుగుతుందన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛభారత్ కు సహకరించాలని కోరారు. అనంతరం పార్కులో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. వాలంటీర్లకు టీ షర్టులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్, జయచంద్ర నాయుడు, మేయర్ అముద, బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు, జిల్లా అధ్యక్షులు జగదీశ్వర నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, యువత, వాలంటీర్లు నాయకులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

పలమనేరు నియోజకవర్గం, సెప్టెంబర్ 25,మనం న్యూస్. పలమనేరు మండల స్థాయిలో జరుగుతున్న, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో పలమనేరు నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు.వివరాలు ఇలా ఉన్నాయి పలమనేరు మండల స్థాయిలో జరుగుతున్నటువంటి స్టేట్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పలమనేరు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూలు నుండి, తొమ్మిదవ తరగతి చదువుతున్న టీ.తనవ్, అండర్ 17,నూరు మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అదే విధంగా 8వ తరగతి చదువుతున్న కే. చైత్ర అనే విద్యార్థిని అండర్ 14,కోకో గేమ్స్ లో, జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులను, నారాయణ విద్యా సంస్థ ప్రిన్సిపాల్ కె. ధరణి కుమార్, అకడమిక్ ఇంచార్జ్ మునిరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ జి వినోద్ కుమార్ విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతోపాటు టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ ను ప్రక్షాళన చేయాలి !

ఆర్.పి.ఐ దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య డిమాండ్

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దళిత, ఆదివాసి ఇతర పేద విద్యార్థిని విద్యార్థులు చదివే లక్ష్యంగా సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో చేరుతున్న విద్యార్థులకు సరైన వసతులు లేని కారణంగా విద్యకు దూరమవుతున్నారు

అందుకు నిదర్శనమే గతంలో 60 శాతం గా ఉన్న హాస్టల్ విద్యార్థిని విద్యార్థుల సంఖ్య నేడు 40 శాతానికి పడిపోయింది కూటమి ప్రభుత్వం తక్షణం సాంఘిక సంక్షేమ శాఖను ప్రక్షాళన చేసి రుచికరమైన భోజనముతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తగు నిర్ణయం తీసుకొని సమీక్ష నిర్వహించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, ద్వారా తెలియజేశారు. ఇటీవల అనేక సంక్షేమ హాస్టల్స్ లలో కల్తీ సరుకులు కారణంగా వందలాదిమంది విద్యార్థిని, విద్యార్థులు కలుషిత ఆహారం తినడంతో హాస్పిటల్ పాలయ్యారు. అందుకు నిదర్శనమే మొన్న నాయుడుపేట గురుకుల పాఠశాల,నిన్న విజయనగరం జిల్లా ఎస్. కోట సంక్షేమ హాస్టల్ విద్యార్థులు హాస్పటల్ పాలయ్యారని తెలియజేశారు

గత ఆరు నెలలుగా హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వడం లేదు ముఖ్యంగా అమ్మాయిలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణం నిధులు విడుదల చేసి, రాష్ట్రంలో ప్రస్తుత ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్స్ చార్జీలను పెంచాలని అంజయ్య డిమాండ్ చేశారు

స్విమ్స్ పిడియాట్రిక్స్ విభాగం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు విజయవంతం

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(సిమ్స్) శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల పీడియాట్రిక్స్ విభాగం వారిఆధ్వర్యంలో 26.09.2024వ తేదీ గురువారం తిరుపతి రూరల్ మండలం శెట్టిపల్లి గ్రామం జెడ్పి ప్రైమరీ స్కూల్ నందు స్కూల్ హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ గారు తెలియజేశారు. పిడియాట్రిక్స్ విభాగాధిపతి పునీత్ గారు మాట్లాడుతూ... స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల నందు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. ఈ రోజు క్యాంపు నందు 60 మంది పిల్లలకు పరీక్షలు చేసి దానీలో కొంత మందికి జబ్బులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచినలు ఇవ్వడం జరిగింది. ఈ తరహా క్యాంపులు ప్రతినెల స్విమ్స్ వారు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. డా? ఎన్.టి.ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు ఇ.హెచ్.ఎస్. కలిగిన వారి పిల్లలకు ఎటువంటి రుసుము లేకుండా స్విమ్స్ నందు చిన్న పిల్లల విభాగంలో ఉచితంగా వైద్యం చేయబడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ సిస్టర్ పద్మజ , స్టాఫ్ నర్సు సుకన్య పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రపై గ్రామసభ నిర్వహించి ప్రణాళికలను సిద్ధం చేయాలి

అధికారుల సమీక్ష సమావేశంలో ఎంపీడీవో చంద్రశేఖర్.

సత్యవేడు, సెప్టెంబర్ 26, మనం న్యూస్,స్వర్ణాంధ్ర 2047కు సంబంధించి ప్రతి పంచాయతీ పరిధిలోని గ్రామ సభలు నిర్వహించి తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై పంచాయతీ సెక్రటరీలు,సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ రెండు రోజుల్లో గ్రామ సభలు జరిపి స్వర్ణాంధ్ర ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.అలాగే స్వచ్ఛత హే సేవా ముగింపు కార్యక్రమాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా సచివాలయ పరిధిలో సంబంధిత సచివాలయ సిబ్బంది ఇది మంచి

ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన ప్రజాప్రతినిధులు,అధికారులు కూడా భాగస్వామ్యం కావడం వల్ల వందరోజుల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు.

హౌసింగ్ శాఖ ఇన్చార్జి డిఈ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో 19 లేఔట్లలో కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణాలను మార్చి నెలాఖరుకు పూర్తి చేయాల్సి ఉందన్నారు.గడువు పూర్తయితే బిల్లులు మంజూరు కావన్నారు.ఈ నేపథ్యంలో 500 పక్కాగృహాలకు గాను 389 ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇవన్నీ కూడా పూర్తయ్యాలా సంబంధించిన లబ్ధిదారులకు సెప్టెంబర్ 27,28 తేదీల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.దీనిపై సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లు దృష్టి సారించి గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.అంతకు మునుపు స్వర్ణాంధ్రకు సంబంధించిన గోడపత్రికలను అధికారులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు పంచాయతీ సెక్రెటరీఎముని రవికుమార్, హరీష్,రజిత, ప్రకాష్,మాధవి,కుముద, లీలామాధవ్,పలువురు అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

పడేసిన మందుల పై విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారులు

శాంతిపురం మండలం సెప్టెంబర్ 26 మనం న్యూస్ : గురువారం పలు వార్త పత్రికల్లో ప్రభుత్వ మందులు ముళ్ల పొదల్లో అన్న కథనం వెలవడడంతో రాళ్ళబూదుగూరు ప్రాథమిక వైద్యాధికారులు స్పందిచి మందులు ఎవరు పడేశారో తెలుసుకున్నారు. చిన్నారిదొడ్డి సచివాలయం వని తెలియడంతో అక్కడ విదులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బందిని మందలించి వెంటనే అక్కడ ఉన్న మందులను తీసివేయాలని ఆదేశించారు వారికి మెమోలు జారీచేశారు. వారు ముళ్ల పొదల్లో పడేసిన మందులను తీసివేశారు. తరువాత జిల్లా వైద్యాధికారి హర్షవర్ధన్ తన సిబ్బందితో కలిసి రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లి డాక్టర్లను, సిబ్బందిని విచారించారు. చిన్నారిదొడ్డి సచివాలయంకు సంబందించిన ఔషధాలు అని తెలుసుకొని రాళ్ళబూదుగూరు వైద్యలు శివకుమారి, ఉషారాణితో కలిసి చిన్నారిదొడ్డి సచివాలయంకు వెళ్లి ఎంఎలెచ్పీ సుస్మిత, ఏఎన్ఎం అమరావతి, ఆశా వర్కర్ అనుసూయమ్మలను పంచాయతీ పెద్దల సమచ్చలలో విచారించారు. సచివాలయంలోకి రెండు మూడు

దఫాలు పాములు వెళ్లడంతో భయభ్రాంతలకు గురైన సచివాలయం సిబ్బంది కార్యాలయంలోని పనికిరాని సామాగ్రిని తీసివేసి శుభ్రపరచాలని పంచాయతీ కార్మికులకు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వారు చెత్త చెదారం తీసివేస్తుండగా, ఎక్స్పైరేడేట్ అయిన మందులను కూడా తీసివేయాలని ఆరోగ్య సిబ్బంది. కారికులకు తెలిపారు వారికి ఏ మందులు తీయాలో తెలియక వినియోగం తేది ఉన్న మందులను కూడా తీసి పడేశారని విచారణ అధికారులకు తెలిపారు. అదే విషయాన్ని పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యంరెడ్డి విచారణ అధికారులకు రాత పూర్వకంగా రాసి ఇచ్చారు. సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, డాక్టర్లు తెలిపిన వివరాల నివేదికను జిల్లా ఉన్నత అధికారులకు పంపుతామని విచారణ అధికారి డిపిఎంఓ డాక్టర్ హర్షవర్ధన్ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న సెబ్, మైనింగ్ అధికారులను సస్పెండ్ చేయాలి : సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి

శ్రీకాళహస్తి నియోజకవర్గం రూరల్ మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో ఉన్నటువంటి ట్రెంచ్ వివాదం జరిగిన ప్రదేశాన్ని సిపిఐ పార్టీ నాయకులు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న స్థానికంగా ఉన్నటువంటి సేబ్, మైనింగ్ అధికారులు మామూల్ల మత్తులో పడి ఇసుక అక్రమ రవాణాను అరికట్టలేకపోతున్నారన్నారు స్వర్ణముఖి నది లో తవ్వకాలు చేపడితే భూగర్భ జలాలు అడుగంటుతాయని తెలిసినప్పటికీ అధికారులు ఏ కోశాన పట్టించుకోవడం లేదన్నారు ఇసుక అక్రమార్కులు స్మశాన దిబ్బలను కూడా చూడకుండా జెసిబి లతో తవ్వకాలు చేస్తూ అధికారులకు మామూల్లు ఇస్తూ ఇసుక బకాసురులు లక్షల రూపాయలు గడిస్తున్నారు ఇప్పటికైనా దీనిపై జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది లేని పక్షంలో పుల్లారెడ్డి కండ్రిగ గిరిజనులను, దళితులను ఐక్యం చేసి అధికార పార్టీ ఇసుక బకాసురులను ఎండగడతామన్నారుఈ కార్యక్రమంలో

నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, రూరల్ మండలం కార్యదర్శి మించల శివకుమార్, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి తదితరులు పాల్గొన్నారు

ప్రజల సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

శాంతిపురం మండలం సెప్టెంబర్ 26 మనం న్యూస్ : మండల పరిధిలోని గుంజార్లపల్లి, అబకలదొడ్డి, కెనమా కులపల్లి మరియు రాళ్ళబూ దుగూరు గ్రామాలలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల పాలనలో నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ, పేదల కోసం అన్న క్యాంటీన్లు, ఒకేసారి 1000 పెంచి 4 వేల రూపాయలు ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను, ప్రతి నెల ఒకటో తారీఖునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం జరిగిందని ప్రజలకు వివరించారు.అలాగే విజయవాడ నగరం వరదలతో

విలవిలలాడుతున్నప్పుడు,పది రోజులపాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, కార్యదర్శి నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్,ఆర్ఎస్ మని,చంద్రశేఖర్, నాగరాజు,చలపతి, రమేష్,రుద్రప్ప,బసవరాజు, జయరాజు, కుమార్,శ్రీనివాసులు రెడ్డి,శ్యామలమ్మ, సుగుణమ్మ,సర్పంచ్లు ఏవి జయరాం, జనార్దన్ రెడ్డి, లక్ష్మీ మురుగేష్,బాలకృష్ణ,ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఎంపీడీవో కుమార్, పంచాయతీ కార్యదర్శి వనిత మరియు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయించండి

చిత్తూరు ఆర్డీవో కు వీఆర్ఏల వినతి

చిత్తూరు, సెప్టెంబర్ 26 : చిత్తూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని చిత్తూరు జిల్లా గ్రామ రెవిన్యూ సహాయకుల (వీఆర్ఏ) సంఘం అధ్యక్షులు టీ కోదండన్ కోరారు. ఈ మేరకు కోదండన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు వీఆర్ఏలు గురువారం సాయంత్రం చిత్తూరు ఆర్డీవో చిన్నయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోదండన్ మాట్లాడుతూ ... చిత్తూరు జిల్లా పరిధిలోని 10 మండల తహసిల్దార్ కార్యాలయాల్లో అటెండర్, వాచ్ మెన్, వాహన డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఖాళీ పోస్టుల భర్తీ పూర్తి అయిందని, అయితే చిత్తూరు జిల్లాలో మాత్రం సంబంధిత పోస్టుల భర్తీలో జాప్యం జరుగుతోందన్నారు. గతంలోనూ పలుమార్లు పోస్టుల భర్తీ విషయంలో వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోయిందన్నారు. ఈ విషయంగా ఇటీవల జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించామని, స్పందించిన కలెక్టర్ పోస్టుల భర్తీ విషయంగా చిత్తూరు ఆర్డీవోకు సిఫార్సు చేశారని పేర్కొన్నారు. ఈ విషయంలో ఆర్డిఓ వెంటనే చర్యలు చేపట్టి డిగ్రీ, ఇంటర్మీడియట్ చదువులు చదువుకొని గత 20 సంవత్సరాలుగా నెలకు కేవలం రూ 10, 500 చొప్పున అరకొర వేతనాలతో పనిచేస్తున్న తమను ఆదుకోవాలని కోరారు. ఆర్డిఓ ను కలిసిన

వారిలో సంఘం గౌరవాధ్యక్షులు యామల లక్ష్మణ, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తితో పాటు పలువురు వీఆర్ఏలు ఉన్నారు.

చదువు మానివేసిన వారికి ఓపన్ స్కూల్ లో ప్రవేశం కల్పించాలి

తిరుపతి ,సెప్టెంబర్ 26: అనివార్య కారణాల వలన మధ్యలో చదువు మానివేసిన వారికి ఓపన్ స్కూల్ నందు పదవ తరగతిలో ప్రవేశం కల్పించడానికి చర్యలు చేపట్టాలని ఓపెన్ స్కూల్ తిరుపతి జిల్లా రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేందర్ రావు మరియు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ గురుస్వామి రెడ్డి లు అన్నారు. తిరుచానూరు ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో వారు ఓపెన్ స్కూల్ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడో మానివేసిన చదువును కొనసాగించడానికి ఓపన్ స్కూల్ చక్కటి అవకాశం కల్పించిందని చెప్పారు. ఎలాంటి చదువు లేకపోయినా 14 ఏళ్లు పూర్తి అయిన వారు పదవ తరగతి,పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ద్వారా చదవవచ్చునని తెలియజేశారు.ఓపెన్ స్కూల్ ధ్రువీకరణ పత్రాలు కూడా రెగ్యులర్ విద్యతో సమానమని వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వారి వారి పరిధిలోని డ్రాప్ అవుట్లను గుర్తించి ఓపెన్ స్కూల్ నందు చేర్పించడానికి కృషి చేయాలని తెలిపారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాలను గత సంవత్సరం కంటే కూడా ఎక్కువ జరిగేటట్లు ప్రయత్నించాలని సూచించారు. ఓపెన్ స్కూల్ నందు ప్రవేశాలు పొందినవారు సెలవు రోజులలో 31 పిసిపి తరగతులకు హాజరవల్సిన అవసరం ఉందని దీనివలన

తరగతి పుస్తకాల పైన పట్టు వస్తుందని అభ్యాసకులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా అక్రమణాలను తొలగించి... ప్రభుత్వానికి సహకరిస్తున్న...

మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ వెల్లడి..

మదనపల్లి. 26సెప్టెంబర్. మనంన్యూస్: మదనపల్లి పట్టణం గాంధీ రోడ్ లోని తన నివాసం ఉన్న స్థలంలో గతంలో మా సోదరులు కొంతమేర ఆర్.అండ్.బి స్థలంలో నిర్మాణాలు చేపట్టినట్లు.. అధికారులు సూచించిన మేరకు తామే స్వచ్ఛందంగా తొలగించి ప్రభుత్వానికి సహకరిస్తున్నామని మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ స్పష్టం చేశారు... గురువారం తమ నివాసం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల

సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు గురికాకుండా స్వతంత్ర నిర్ణయాలతో విధులు నిర్వహించాలని గుర్తు చేశారు. తమ పెద్దలు ఆర్ అండ్ బి స్థలంలో అక్రమంగా నిర్మించిన అక్రమాలను తానే స్వచ్ఛందంగా తొలగించి ప్రభుత్వానికి సహకరిస్తున్నానని తెలిపారు... గాంధీ రోడ్ లో ప్రభుత్వ అధికారులు ఎవరి ప్రలోభాలకు లోను కాకుండా ఆర్ అండ్ బి స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ముజీబ్ హుస్సేన్ డిమాండ్ చేశారు..

తిరుపతి జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలు.

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 25-09-2024 వ తేదీ నుండి 24-10-2024 వ తేదీ వరకు అమలు. ముందస్తు అనుమతి లేనిదే ఎలాంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించరాదు. ర్యాలీలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే చట్ట ప్రకారం పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక. జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్.,శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా 25.09.2024 వ తేదీ నుంచి 24.10.2024 వ తేదీ వరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఏదైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేయాలంటే ముందస్తుగా లిఖితపూర్వకంగా పోలీసు వారికి అర్జి ఇచ్చి, వారి నుండి అనుమతి తీసుకోవాలి. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, సమావేశాలు మొదలగునవి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ పార్టీ నాయకులు, సంస్థలు, వివిధ సమూహాలు, ప్రజలు పోలీస్ వారి ఉత్తర్వులను పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణ చేయడానికి పోలీస్ వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారు విజ్ఞప్తి చేశారు.

గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం...

ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదికలో ఎంఎల్ఏ డాక్టర్ వి.ఎం థామస్.గంగాధర నెల్లూరు మండలం వేపంజేరి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే.రాష్ట్రంలోనే ఇండస్ట్రియల్ అభివృద్ధికి అనువైన ప్రదేశం గంగాధర నెల్లూరు ఉందని ఇండస్ట్రీలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నియోజకవర్గాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా అందరూ ఎమ్మెల్యేలు ,ఎంపీలతో కలిసి ముందుకు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.చంద్రబాబు ప్రభుత్వంలో కక్ష సాధింపులు ఉండవని అభివృద్ధికి తోడ్పడే ఎవరినైనా కలుపుకుపోతానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వము లాగా ప్రజలను ఇబ్బందులకు గురి చేసే పనులు ఈ ప్రభుత్వంలో ఉండదని,ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు.

అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం వేడుకలు...

చంద్రగిరి సెప్టెంబర్ 26 మనం న్యూస్ : అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారులు శ్రీ వరం లలిత కుమారి మరియు కె భాస్కర్ బాబు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖనం మరియు పద్య పఠనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిపకాన్ని పరిచిన విద్యార్థులకు శుక్రవారం చంద్రగిరి కోట ఆవరణంలో సాయంత్రం స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని చేతుల మీదుగా సర్టిఫికెట్ మరియు మెమెంటోలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేసిన విద్యుత్ అధికారులు..!



చంద్రగిరి, సెప్టెంబర్ 26 మనంన్యూస్: మండల పరిధిలోని నరశింగాపురం పంచాయతీయాదవ వీధిలోవిద్యుత్ తీగల వల్ల ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొని ఉందని మనం దినపత్రికలో గురువారము ప్రచురితమైన వార్తకు సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి నఏఇ నాగరాజ్ డిఇ శేషాద్రి రెడ్డి కిసమాచారం అందించి వెంటనేరోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ తీగలను తొలిగించిఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండాచర్యలు తీసుకున్నారు.స్పందించిన అధికారులకు స్థానిక గ్రామస్తులకృతజ్ఞతలు తెలియజేశారు.

ఏపీ ఎస్పీడీసీఎల్ చిత్తూరు రూరల్ ఈఈగా సురేష్ కుమార్

చిత్తూరు, సెప్టెంబర్ 26 : ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (ఏపీ ఎస్పీడీసీఎల్) చిత్తూరు రూరల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) గా సురేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం మధ్యాహ్నం ఈఈ విలేకరులతో మాట్లాడారు. తమ రూరల్ పరిధిలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా తమ పరిధిలో పనిచేస్తున్న ఏపీ ఎస్పీడీసీఎల్, ట్రాన్స్కో ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరింప చేస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఈఈగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ కుమార్ ను ఏపీ ఎస్పీడీసీఎల్ చిత్తూరు అర్బన్ ఈఈ ఎం మునిచంద్రతో పాటు చిత్తూరు అర్బన్, రూరల్ విభాగాలకు చెందిన పలువురు ఏడిఇలు, ఏఈలు అభినందించారు.

ఆస్తి తగాదాల్లో నలుగురికి జైలు శిక్ష జరిమానా.

బంగారుపాళ్యం సెప్టెంబర్ 26. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం బోడబండ్ల పంచాయతీ పొన్నెపాలెం గ్రామంలో 2021 వ సంవత్సరం ఆగస్టు నెల 11వ తేదీ మాధవయ్య కుటుంబానికి రఘు రామయ్య కుటుంబానికి ఆస్తి విషయంలో గొడవలు పడ్డారు. ఈ కేసులో మాధవయ్య తండ్రి లోకనాథం, లోకనాథం తండ్రి జగన్నాథం, ఇరువురికి ఒక సంవత్సరం జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా, ఈ కేసులో ప్రత్యర్థి వారు ఈశ్వర్ మందడి, (అలియాస్) రామరాజు, తండ్రి రఘురామ మందడి, రఘురామ మందడి తండ్రి జగన్నాథ మందడి, వీరికి రెండు సంవత్సరాల జైలు శిక్ష 2000 రూపాయల జరిమానా కోర్టు వారు విధించారు. ఈ కేసును ఏపీపీ రామకృష్ణారెడ్డి ఎపిపి శ్రీలత వాదించారు. ఈ కేసును బంగారు పాల్యం హెడ్ కానిస్టేబుల్ సామ్రాజ్ సాక్షులను సకాలంలో హాజరు పరిచి వారిచే సాక్షాలను చెప్పించినందున, ఈ కేసును ముందుండి నడిపించిన హెడ్ కానిస్టేబుల్ సామ్రాజ్ ని సీఐ కే. శ్రీనివాసులు

పితృదేవతలకు పిండ ప్రధానం చేసుకోండి

కపిలతీర్థం బ్రాహ్మణ సేవా సంఘం పిలుపు

భాద్రపద బహుళ పాడ్యమి సందర్భంగా.. పితృదేవతలకు పిండ ప్రధానం చేయదలచిన వారు .. అక్టోబర్ 2వ తేదీ అమావాస్య నాడు స్థానిక కపిలతీర్థంలో ఉదయం 7 నుండి మధ్యాహ్నం 2 గంటల లోపు చేసుకోవచ్చునని... కపిల తీర్థం బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సభ్యులు విజయభాస్కర్ శర్మ , అనిల్ కుమార్ తదితరులు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. ఎటువంటి డిమాండ్ లేకుండా.. పిండ ప్రధానము చేసుకునే వారు సంతోషంగా ఇచ్చే దాంతోనే పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. 250 మంది సభ్యులతో ఈ సంఘ%శీ% నడుస్తున్నదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆరణీ శ్రీనివాసులు , టిటిడి ఈవో ల సహకారంతో కపిలతీర్థంలో చలువ పందిళ్ళు వేయడం ఆనందకరమన్నారు. ఈ అవకాశాన్ని పిండ ప్రధాన%శీ% చేయదలచిన వారు వినియోగించుకోవాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పిలుపు

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు నియోజకవర్గ పార్టీ శాఖ కార్యదర్శుల సమావేశం వి సి గోపీనాథ్ అధ్యక్షతన జరిగిందిసమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నియోజకవర్గంలోని ఆయా పార్టీ శాఖల లోని వివిధ వర్గాల ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. పార్టీ శాఖలను బలోపేతం చేయడానికి పార్టీ సభ్యత్వం పెంచడానికి ప్రతి పార్టీ శాఖ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలని శాఖా కార్యదర్శులకు నాగరాజు పిలుపునిచ్చారు. రామన్న రోజుల్లో చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు మిల్టెంట్ పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు

సమావేశంలో చిత్తూరు నియోజకవర్గ పార్టీ శాఖ కార్యదర్శులు వి సి గోపీనాథ్ ,దాసరి చంద్ర , విజయ్ గౌరి, కుమారి ,రమాదేవి, జమీలాబి ,మునుస్వామి ,నాగరాజు హరినాథ్

తదితరులు పాల్గొన్నారు.

సబ్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి దారపనేని

కనిగిరి సెప్టెంబర్ 26 మనం న్యూస్: కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ ఎస్సై టి. కిషోర్ బాబును గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవతో సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ పామూరు పట్టణంలో ప్రధానమైన సమస్య ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దారపనేని రాజేంద్ర, పోక నాయుడు బాబు, యర సింగ్ రాయుడు, మట్లే రాహుల్ యాదవ్ పాల్గొన్నారు.

మాగుంట పార్వతమ్మకు,ఘనంగా నివాళులర్పించిన బైరెడ్డి, దారపనేని

కనిగిరి సెప్టెంబర్ 26 మనం న్యూస్: ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు, కావలి శాసనసభ్యులు మాగుంట పార్వతమ్మ మంగళవారం స్వర్గస్తురాలైనారు. గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ మా గుంట పార్వతమ్మ సంపన్న కుటుంబంలో జన్మించిన సేవాగుణం, మాననీయ విలువలతో ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, భర్త దివంగత సుబ్బరామిరెడ్డి వారసురాలిగా రాజకీయ ప్రవేశం చేసి అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఆమె మృతి చెందారన్న వార్త ప్రకాశం జిల్లా వాసులను శోకసముద్రంలో ముంచేసిందన్నారు. 1996లో ఒంగోలు పార్లమెంటు సభ్యురాలిగా, 2014లో కావలి శాసన సభ్యురాలిగా సేవలందించారని దారపనేని, బైరెడ్డిం కొనియాడారు. గడ్డం వెంకటరత్నం, మిరియం సుబ్బరాయుడు, కౌలూరి ఖాజా రహమతుల్లా, దారపనేని రాజేంద్ర, నరసింహనాయుడు, నాగరాజు, యర సింగ్ రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, యడవల్లి వెంకట్ రెడ్డి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

వి. కోటలో బంగాళాదుంప సాగు పై రైతులకు అవగాహన సదస్సు : జిల్లా ఉద్యాన శాఖ అధికారి

వి.కోట, సెప్టెంబర్ 26 మనం న్యూస్: బంగాళాదుంప సాగు పై వి.కోట మండలంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.గురు వారం వి.కోటలో బంగాళాదుంప పంట విధానం పై జిల్లా ఉద్యాన శాఖ అధికారి కోలార్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా.మంజునాథ్ రెడ్డి, డా.ఉష లతో కలసి రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ వి. కోట మండలంలో బంగాళాదుంప సాగు పై కోలార్ లోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ శిక్షణా కార్యక్రమంలో బంగాళాదుంప రకాలు, వాటి సాగు విధానం, పంటకు వచ్చే చీడలు, తెగుళ్లు వాటి నివారణ చర్యల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దీనితో

పరిశుభ్రతలో ప్రపంచంతో పోటీ పడదాం...

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం..

నీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

" లిడయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

(చిత్తూరు,సెప్టెంబర్ 26,మనం న్యూస్,) : ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పని చేస్తున్నామని.. చిత్తూరు నియోజకవర్గం పరిధిలో ప్రజా సమస్యలను దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని గౌ.శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ గారు చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 12 నుంచి 1 గంట మధ్య "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఫోన్ ద్వారా సమస్యలను తెలుపగా.. ఎమ్మెల్యే గారు స్వయంగా వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. గురువారం నాటి "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో మొత్తం 42 మంది ఫోన్ కాల్స్ ద్వారా తమ సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ఎక్కువగా నగరపాలక పరిధిలో నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల పరిధిలో రోడ్లు, రెవెన్యూ, పోలీసు, ట్రాన్స్ కో శాఖలకు సంబంధించి సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.

ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తరాదు..

డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే గారు నగరపాలక, నియోజకవర్గం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేసవి, భూగర్భ జలాలు తగ్గిన నేపథ్యంలో ఎక్కువగా నీటి సమస్యలు వస్తున్నాయని.. వీటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమస్య ఎక్కువగా ఉన్నచోట కొత్త బోర్లు తవ్వాలని, బోర్లు ఎండిపోయిన ప్రాంతాల్లో తక్షణం అదనపు టాంకర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో భూగర్భ జలాలు పెంచేందుకు వీలుగా చెరువులో పూడికతీత పనులు చేపట్టాలన్నారు. రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విలీన పంచాయతీలు, శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగు పరచాలన్నారు. అనంతరం గత నెలలో నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో అందిన వినతుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఇకపై నెలలో ఒకరోజు డయల్ యువర్ ఎమ్మెల్యే..

ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో, నాణ్యతగా పరిష్కరించడం కోసం "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని నెలలో ఒకరోజు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే గారు చెప్పారు. సమస్యల పరిష్కారానికి సమయం కావాల్సిన దృష్ట్యా ఇకపై నెలలో ఒకరోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని.. ప్రతి ఒక్కరి సమస్య వినేందుకు వీలుగా కార్యక్రమం నిర్వహించే సమయాన్ని గంట నుంచి మూడు గంటలకు పెంచుతామన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, తహశీల్దార్ కళావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు

నిరుద్యోగ సమస్య తీరాలంటే సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరగాలి

కేంద్ర ప్రభుత్వం పిఎంఈజిపి ద్వారా సబ్సిడీ మంజూరు

చదువుకున్న యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎం పి

వృత్తిలో ప్రావీణ్యం ఉన్న వారు ఒక క్లస్టర్ గా ఏర్పడి వ్యాపారం మొదలు పెడితే మరింత ఫలితాలు వస్తాయి : అసిస్టెంట్ కలెక్టర్

బ్యాంకర్లు ఎం ఎస్ ఎం ఈ కింద ఉదారంగా రుణాలు ఇవ్వండి : ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర కమిషన్ డైరెక్టర్

(చిత్తూరు, సెప్టెంబర్ 26 మనం న్యూస్): నిరుద్యోగ సమస్య తీరాలంటే సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరగాలని చిత్తూరు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు.

గురువారం జిల్లా సచివాలయం లోని డి ఆర్ డి ఏ సమావేశ మందిరంలో పి ఎం ఈ జి పి పథకము నకు సంబంధించి జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి చిత్తూరు ఎం పి తో పాటు ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర కమిషన్ (కెజిఐసి) డైరెక్టర్ డా. ఎస్. గ్రీష్, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డి ఆర్ డి ఏ పి డి తులసి, ఎల్ డి ఎం హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య తీరాలంటే సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరగాలన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించడంతో పాటు రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎంఈజిపి కింద విరివిగా రుణాలు, సబ్సిడీ మంజూరు చేస్తున్నదని అన్నారు. చదువుకున్న యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని మరికొందరికి ఉపాధి కల్పించవచ్చన్నారు. దీని ద్వారా జిల్లాలో నిరుద్యోగ సమస్యను తగ్గించవచ్చన్నారు. ఔత్సాహికులు వారి ప్రాజెక్టులు సిద్ధంగా ఉంటే త్వరితగతిన ఋణాలు మంజూరు చేయాలని ఎల్ డి ఎం కు సూచించారు. డిఆర్డిఏ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్ లో టమోటా ప్రొసెసింగ్ యూనిట్ లు, మామిడి గుజ్జు పరిశ్రమ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. పట్టుగూళ్ల పెంపకం, పాల డైరీ, పౌల్ట్రీ, హోటల్ ల ఏర్పాటుకు సంబంధించి స్కీమ్ లు ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల, నియోజకవర్గ పరిధిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ వృత్తిలో ప్రావీణ్యం ఉన్న వారు ఒక క్లస్టర్ గా ఏర్పడి వ్యాపారం మొదలు పెడితే మరింత ఫలితాలు వస్తాయన్నారు. వ్యాపారం చేయదలచిన వారు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని ఒక ఆసరాగా భావించి ఎదగాలన్నారు. తమ ఉత్పత్తులకు మార్కెట్ విలువ తెలుసుకుని వ్యాపారానికి అవసరమైన పెట్టుబడిని నిర్ధారించుకోవాలన్నారు.

ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర కమిషన్ (కెజిఐసి) డైరెక్టర్ మాట్లాడుతూ పిఎంఈజిపి కింద ఉపాధి కల్పించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా కెజిఐసి ద్వారా చేతి మగ్గాలు ఉన్న వారికి వారు నేసే బట్టల ఉత్పత్తిని, నాణ్యతను పెంచే విధంగా పవర్ లూమ్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రీషియన్ వర్క్ చేసే వారికి టూల్ కిట్స్ ఉచితం గా అందించి వారికి ట్రైనింగ్ ఇప్పించడం జరుగుతుందని, వ్యవసాయ, పశు సంవర్ధక, ఫుడ్ ప్రొసెసింగ్ రంగాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా 45 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. డిఆర్డిఏ ద్వారా ఈ సదుపాయాలను పొందవచ్చునన్నారు. మామిడి, టొమాటో గుజ్జు తయారీ పరిశ్రమలకు రూ.50 లక్షల వరకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఔత్సాహికుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎల్ డి ఎం, బ్యాంక్ మేనేజర్ లు ఎం ఎస్ ఎం ఈ కింద ఉదారంగా రుణాలు ఇవ్వాలన్నారు. ఎం ఎస్ ఎం ఈ ద్వారా పరిశ్రమలు స్థాపించి

డి ఆర్ డి ఏ పి డి మాట్లాడుతూ ఔత్సాహికులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ని పొంది పరిశ్రమలు స్థాపించడం ద్వారా వారు ఎదగడం తో పాటు మరికొందరికి ఉపాధి కల్పించవచ్చునన్నారు.

ఎల్ డి ఎం మాట్లాడుతూ ఔత్సాహికులు వారికి ఏ రంగంలో ప్రావీణ్యం ఉందన్నది తొలుత గుర్తించాలని తెలిపారు. తమ ఉత్పత్తులకు మార్కెటింగ్ పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు. లబ్ధిదారులు తామ వ్యాపార అవసరాలకు పొందే రుణం, వచ్చే ఆదాయాన్ని బేరీజు వేసుకుని ముందుడుగు వేయాలన్నారు. ఇలా చేసినప్పుడే మొదలు పెట్టిన వ్యాపారం ద్వారా ఆదాయాన్ని పొంది బ్యాంక్ ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లించగలుగుతారన్నారు. వ్యాపారం మొదలు పెట్టాలనుకున్న వారు వారి ప్రాజెక్టు వివరాలను సవివరంగా తయారు చేసుకుని ముందుకు రావాలన్నారు. ఔత్సాహికులకు ప్రభుత్వం, బ్యాంక్ లు అండగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిఎంఈజిపి సబ్సిడీ వివరాలు సంబంధింత అంశాలపై సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బంగాళాదుంప సాగు పై రైతులకు శిక్షణ కార్యక్రమం

శాంతిపురం మండలం సెప్టెంబర్ 26 మనం న్యూస్ : శాంతిపురం మండలంలోని వెలుగు కార్యాలయ హాలు నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో బంగాళాదుంప సాగు లో మెళకువలు మరియు సస్య రక్షణ పై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించడం జరిగింది .బంగాళాదుంప సాగు చేయదలచిన రైతులు మొదటగా నాణ్యమైన మరియు ధృవీకరించబడిన విత్తన దుంపలను ఎంచుకుని సాగు చేయాలని సూచించారు.విత్తన దుంపలు నాటే ముందుగా రెడోమిల్ గోల్డ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ మందు ద్రావణం తో విత్తన శుద్ధి చేయాలని సూచించారు. బ్యాక్టీరియల్ విల్ట్ ఉన్న పొలం లో టొమాటో, వంగ, మిరప లాంటి పంటలతో కాకుండా , క్యాబేజ్ ,బీన్స్ లాంటి ఇతర పంటల తో పంట మార్పిడి చేయాలని సూచించారు.బంగాళాదుంప కు ఎక్కువగా వచ్చే ఆకు మాడు తెగులు నివారణకు మెటలాక్సిల్ మరియు మాంకోజెబ్ 2 గ్రా / లీ లేదా సైమాక్సీనిల్ మరియు మాంకోజెబ్ పిచికారి చేయాలని సూచించారు.ఈ సలహాలు సూచనలు పాటించడం ద్వారా రైతులు మేలైన దిగుబడని లాభాలను పొందగలరని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఉద్యాన అధికారి డా డి మధు సూదన రెడ్డి, కర్ణాటక రాష్ట్రం కోలార్ కె వి కె శాస్త్ర వేత్తలు డా టి బి మంజునాథ రెడ్డి, డా కే ఎం అషా , ఉద్యాన అధికారులు డింపు ప్రియ, విండ్య, రైతు సేవా కేంద్రాల సిబ్బంది మరియు శాంతిపురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథన్ నాయుడు,చలపతి,నాగరాజు, ఉయ్యాల జయరాం రెడ్డి, రమేష్, శ్యామలమ్మ,పలువురు నాయకులు శాంతిపురం, రామకుప్పం మండలాల రైతులు పాల్గొన్నారు.

ఉత్సవాల దేవునికి ఏడాది పూర్తి ఉత్సవాలే ఉత్సవాలు

365 రోజుల్లో 450పై ఉత్సవాలు !

తిరుమల,26సెప్టెంబర్,మనం న్యూస్:"స్మరణా త్సర్వపాపఘ్నం స్తవనా దిష్టవర్షిణమ్ దర్శనా న్ముక్తిదం శ్రీనివాసం భజే నిశమ్" అని స్వామిని తలంచిన అన్ని పాపాలు హరించబడుతాయి, కోరికలు ఈరేడుతాయి, ముక్తి సంప్రాప్తిస్తుంది అన్నది శ్రీవారి భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తజనప్రియుడు, ఆశ్రితకల్పతరువు, కోరిన వరాలిచ్చే కోనేటిరాయుడ్కెన శ్రీ వేంకటేశుడు వెలసివున్న తిరుమల దివ్యక్షేత్రంలో అన్నీ అద్భుతాలే. నిత్య కల్యాణం పచ్చతోరణంగా ప్రసిద్ధి గాంచిన వేంకటాచలంలో ప్రతిరోజూ ఉత్సవమే. సుప్రభాతం, తోమాల, సహస్రనామార్చన వంటి నిత్యోత్సవాలు, అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, పూలంగి, శుక్రవారాభిషేకం వంటి వారోత్సవాలు, రోహిణి, ఆరుద్ర, పునర్వసు, శ్రవణం వంటి నక్షత్రోత్సవాలు, కోయిలాళ్వార్ తిరుమంజనం, ఉగాది ఆస్థానం, తెప్పోత్సవం, పద్మావతి పరిణయం, జేష్ఠాభిషేకం, ఆణివార ఆస్థానం, పవిత్రోత్సవం, బ్రహ్మోత్సవం వంటి సంవత్సరోత్సవాలతో ప్రతిరోజూ ఒక పండుగగా, ప్రతిపూటా పరమాన్నభరిత నివేదనలతో, ఏడు కొండలవాడు ఏడాది పొడవునా పూజలందుకుంటూ ఉత్సవాల దేవునిగా, ఆరాధింపబడుతున్నాడు. సంవత్సరానికి ఉన్నవి 365 రోజులే కాని కొండలరాయునికి ఉత్సవాలు 450 కి పైమాటే అంటే అతిశయోక్తిలేదు. అలంకార ప్రియుడైన శ్రీహరి వైభవాన్ని తిలకింప వేయికన్నుల్కెనా చాలవు. స్వామివారి ఉత్సవమూర్తియైన శ్రీ మలయప్ప తన ఉభయదేవేరుల్కెన శ్రీభూదేవీలతో కూడి సర్వాంగసుందరంగా అలంకృతుడ్కె తిరు ఉత్సవాలలో పాల్గొంటూ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తాడు. కమలాక్షు వీక్షించు కన్నులు కన్నులు...

అనాథ శవలకు అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ మణి

కుప్పం సెప్టెంబర్ 26మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో గతవారం ముందు మృతి చెందిన ఇద్దరి అనాథ శవాలకు డీకేపల్లి మాజీ సర్పంచ్ మణి, రైల్వే పోలీసులు మరియు స్థానిక పోలీసులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం పట్టణంలోని స్మశానంలో దహన సంస్కారాలను నిర్వహించారు. గత వారం ముందు ఇద్దరు మృతి చెందారని తెలిపారు. మృతుల బంధువులు ఎవరు రాకపోవడంతో తాము ముందుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీసులు, విలేకరులు మరియు స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

వరుస ప్రమాదాల్లో మొగిలి ఘాట్లో ఇద్దరు లారీ డ్రైవర్లు మృతి.

మరో రెండు లారీల క్లీనర్లకు ఇద్దరికి తీవ్ర గాయాలు.

ఆగి ఉన్న లారీ కింద నిద్రిస్తున్న డ్రైవర్ ఒక్కసారిగా మంటలు చెడరేగడంతో నిద్దుర డ్రైవర్ సజీవ దహనం.

మంటలను అదుపులోకి తీసుకున్న ఫైర్ సిబ్బంది.

సంఘటన స్థలానికి చేరుకున్న బంగారుపాళ్యం పోలీసులు.

కే సునమో సేతి దర్యాప్తు చేస్తున్న బంగారుపాళ్యం పోలీసులు

బంగారుపాలెం సెప్టెంబర్ 26.మనం న్యూస్బీ చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం,బంగారుపాళ్యం మండలం, మొగిలి ఘాట్ వద్ద గురువారం వేకువజామున రెండు గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికీగాయాలయ్యాయి.బ్రేక్ డౌన్ అయి ఆగి ఉన్న కొయ్యల లారీని, వెనుక భాగం నుంచి చక్కెర లోడ్ తో వస్తున్న మరొక లారీ ఢీకొనడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.

ఆగి ఉన్న లారీ ఒక్కసారిగా మంటలు చెలరేగడ%శీ%తో నిద్రిస్తున్న కట్టెల లోడ్ లారీ డ్రైవర్ రామరాజు చింతలగూడెం తూర్పుగోదావరి జిల్లా సజీవ దహనంచెందారు. చక్కెర రోడ్డుతో వస్తున్న లారీ డ్రైవర్ సాయి కృష్ణ మిర్యాలగూడ నల్గొండ జిల్లా ఇతను కూడా అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన లారీ క్లీనర్లు నాగయ్య, యాగయ్య ఇద్దరు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. బంగారుపాళ్యంలో వరుస రోడ్డు ప్రమాదాలపై ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న పలమనేరు డిఎస్పి ప్రభాకర్, బంగారు పాలెం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ కే.శ్రీనివాసులు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని చనిపోయిన వారిని జెసిబిల సహాయంతో బయటికి తీయించారు. కాలుతున్న కట్టెల లారీని ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. ఈ కేసును బంగారు పాల్యం సీఐ శ్రీనివాసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

టీటీడీ ఈవోను మర్యాదపూర్వకంగా కలిసిన కేఎంఎఫ్ ప్రతినిధులు

తిరుపతి(టీటీడి),26సెప్టెంబర్,మనం న్యూస్: కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (నందిని డైరీ) ప్రతినిధులు గురువారం టీటీడీ ఈవో జె.శ్యామలరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో కేఎంఎఫ్ ప్రతినిధులు నందిని డైరీ ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా ఈవోకు వివరించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో శ్రీమతి గౌతమి, కేఎంఎఫ్ ఎండి ఎంకె జగదీష్, డైరెక్టర్లు రఘునందన్, రాజశేఖర్ మూర్తి, మంజునాథ్ పాల్గొన్నారు.

సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల స్థాపనతోనే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

స్కీమ్ లు ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల, నియోజకవర్గ పరిధిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఔత్సాహికులు అడిగిన ప్రశ్నలకు ఎంపి గారు సమాధానం చెప్పారు.వారి అనుమానాలను నివృత్తి చేసారు. అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ వృత్తిలో ప్రావీణ్యం ఉన్న వారు ఒక క్లస్టర్ గా ఏర్పడి వ్యాపారం మొదలు పెడితే మరింత ఫలితాలు వస్తాయన్నారు. వ్యాపారం చేయదలచిన వారు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని ఒక ఆసరాగా భావించి ఎదగాలన్నారు. తమ ఉత్పత్తులకు మార్కెట్ విలువ తెలుసుకుని వ్యాపారానికి అవసరమైన పెట్టుబడిని నిర్ధారించుకోవాలన్నారు. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర కమిషన్ (కెజిఐసి) డైరెక్టర్ మాట్లాడుతూ పిఎంఈజిపి కింద ఉపాధి కల్పించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా కెజిఐసి ద్వారా చేతి మగ్గాలు ఉన్న వారికి వారు నేసే బట్టల ఉత్పత్తిని, నాణ్యతను పెంచే విధంగా పవర్ లూమ్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రిషియన్ వర్క్ చేసే వారికి టూల్ కిట్స్ ఉచితం గా అందించి వారికి ట్రైనింగ్ ఇప్పించడం జరుగుతుందని, వ్యవసాయ, పశు సంవర్ధక, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా 45 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. డిఆర్డిఏ ద్వారా ఈ సదుపాయాలను పొందవచ్చునన్నారు. మామిడి, టొమాటో గుజ్జు తయారీ పరిశ్రమలకు రూ.50 లక్షల వరకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఔత్సాహికుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎల్ డి ఎం, బ్యాంక్ మేనేజర్ లు ఎం ఎస్ ఎం ఈ కింద ఉదారంగా రుణాలు ఇవ్వాలన్నారు. ఎం ఎస్ ఎం ఈ ద్వారా పరిశ్రమలు స్థాపించి డి ఆర్ డి ఏ పి డి మాట్లాడుతూ.. ఔత్సాహికులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ని పొంది పరిశ్రమలు స్థాపించడం ద్వారా వారు ఎదగడం తో పాటు మరికొందరికి ఉపాధి కల్పించవచ్చునన్నారు. ఎల్ డి ఎం మాట్లాడుతూ ఔత్సాహికులు వారికి ఏ రంగంలో ప్రావీణ్యం ఉందన్నది తొలుత గుర్తించాలని తెలిపారు. తమ ఉత్పత్తులకు మార్కెటింగ్ పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు. లబ్ధిదారులు తామ వ్యాపార అవసరాలకు పొందే రుణం, వచ్చే ఆదాయాన్ని బేరీజు వేసుకుని ముందుడుగు వేయాలన్నారు. ఇలా చేసినప్పుడే మొదలు పెట్టిన వ్యాపారం ద్వారా ఆదాయాన్ని పొంది బ్యాంక్ ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లించగలుగుతారన్నారు. వ్యాపారం మొదలు పెట్టాలనుకున్న వారు వారి ప్రాజెక్టు వివరాలను సవివరంగా తయారు చేసుకుని ముందుకు రావాలన్నారు. ఔత్సాహికులకు ప్రభుత్వం, బ్యాంక్ లు అండగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిఎంఈజిపి పథకానికి సంబంధించిన వివరాలను, సబ్సిడీ సంబంధింత అంశాలను ఔత్సాహికులకు సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలీసు లాంఛనా లతో పార్వతమ్మ అంత్యక్రియలు

(మొదటి పేజీ తరువాయి)

ఆమెకు ప్రత్యేక గుర్తింపు వుందని, ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధం వుందని మంత్రి గొట్టిపాటి అన్నారు. అనంతరం మధ్యాహ్నం పోలీసు లాంఛనాలతో పార్వతమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత మాగుంట నివాసంలో పార్వతమ్మ పార్థివ దేహానికి పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, పోలీసు బ్యాండ్‌తో నివాళు లర్పించారు. భారీగా మాగుంట అభిమానులు, ప్రజాప్రతినిధులు వెంటరాగా నగరంలో కెవిఆర్ పెట్రోలు బంకు, ఎస్2 సినిమాహాలు, విజయ మహల్ గేటు నుంచి గాంధీబొమ్మ, కనకమహల్‌సెంటర్, ఆత్మకూరు బస్టాండు మీదుగా అంతిమ యాత్ర శ్మశానవాటికకు చేరింది. అనంతరం పోలీసులు మౌనం పాటించి గౌరవ వందనం చేశారు. పార్వతమ్మకు నివాళిగా గాల్లోకి మూడురౌండ్ల కాల్పులు జరిపి నివాళు లర్పించారు. మాగుంట పార్వతమ్మ మనుమడు మాగుంట సుబ్బరామిరెడ్డి (జూనియర్) అంత్యక్రియలను పూర్తి చేశారు. ఈ అంత్యక్రియల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దామచర్ల జనార్దన్, పలువురు ప్రజా ప్రతినిధులు, పెద్దఎత్తున మాగుంట అభిమానులు, రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కడసారి చూపు

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 26: కావలి మాజీ ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంటు ఎంపీ మాగుంట పార్వతమ్మ అంతిమ వీడ్కోలు కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని కడసారి చూపు చూశారు. నెల్లూరులో ప్రభుత్వ లాంఛనాలతో పోలీసుల గౌరవ వందనంతో ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ కు అంత్యక్రియలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

మాజీ ఎమ్మెల్యే పార్వతమ్మకు నివాళి అర్పించిన ప్రతాప్ కుమార్ రెడ్డి

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 26: కావలి మాజీ శాసన సభ్యురాలు, ఒంగోలు మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. గురువారం కావలి పట్టణం ముసునూరులోని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్వతమ్మకు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్వతక్క తనకు రాజకీయంగా ఎన్నో సలహాలు సూచనలు అందజేశారని, ఆమె లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తన మంచిని కోరుకునే వారిలో పార్వతమ్మ అక్క తనకెంతో అండగా ఉన్నారని కొనియాడారు. మన కావలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందరితో మంచిగా ఉండి కావలిని అభివృద్ధి చేయాలని తనకు వెన్నంటి ఉండి సలహాలు ఇస్తూ ఉండేదని తెలిపారు. కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి కావలి ట్రంక్ రోడ్డు కు మాగుంట పార్వతమ్మ పేరు పెడతాము అని చెప్పడం శుభపరిణామం అని, అందుకు మేమంతా సహకరిస్తామన్నారు. కావలి పట్టణానికి ఏదైనా మంచి చేసిన వారు ఉన్నారా అంటే మా గుంట పార్వతమ్మ హయాంలోనే జరిగిందన్నారు. సమ్మర్ స్టోరేజ్ కావచ్చు, కావలి ట్రంకు రోడ్డు కావచ్చు, వెంగళరావు నగర్ లోని ప్రధాన రహదారులకు సిసి రోడ్లు కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం లోనే అనేకమైన నిధులు సేకరించి కావలిని అభివృద్ధి చేసిన ఘనత ఆమెదే అని కొనియాడారు. అలాంటి పార్వతక్కను ఇక చూడలేమని ఆమె ఆశయాలను కొనసాగించడానికి తామెప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమయంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని తప్పుదారి పట్టించే క్రమంలో

లడ్డూను కూడా రాజకీయం చేసినవారికి శిక్ష తప్పదు

కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 26: ప్రస్తుతము చంద్రబాబు నాయుడి ప్రభుత్వం అభివృద్ధి చేయలేక తప్పుదారి పట్టించే క్రమంలో తిరుపతి తిరుమల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి తీర్థప్రసాదమైనటువంటి లడ్డును కూడా రాజకీయం చేస్తూ వాడుకుంటున్నారని అందుకు కారకులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి శిక్ష తప్పదని కావలి మాజీ శాసనసభ్యులు రామీరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల మనోభావాలను, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చంద్రబాబు నాయుడు నీచ సంస్కృతికి తెరతీశాడన్నారు. అదలో భాగమే పవిత్ర లడ్డును రాజకీయాలకు ఉపయోగించుకోవడం తద్వారా రాష్ట్ర అభివృద్ధిని తప్పుదోవ పట్టించే క్రమంలో భాగమేనని ఆయన పేర్కొన్నారు. ఇవన్నీ కూడా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అందుకనే తమ అధినాయకుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఈనెల 28వ తేదీన ఆయా దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు చేపట్టే కార్యక్రమం కలిగి ఉన్నామన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు 28వ తేదీన కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఉదయం ఏడు గంటలకు కావలి కలుగోలమ్మ దేవస్థానంలో కార్యకర్తలు నాయకులు కలిసి పూజలు చేపట్టాలని సూచించారు. అలాగే తొమ్మిది గంటల నుంచి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ఉన్న నాయకులు వారి వారి ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఇకపోతే ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 రోజుల్లో చేసిన అభివృద్ధిపై మాట్లాడారు. 2014లో అబద్ధాలు చెప్పి గద్దెనెక్కారని, అలాగే 2024 లో రెండవసారి అబద్ధాలు చెప్పి ముఖ్యమంత్రి పీఠం ఎక్కారన్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఆరు పథకాలను ఎలక్షన్లకు ముందు చేస్తానని హామీ ఇచ్చారని, ప్రస్తుతం అవి చేయలేకపోతున్నామని వాటిని తప్పుదారి పట్టించే క్రమంలో రకరకాల రాజకీయాలను చేపట్టారని ఎద్దేవ చేశారు. గుంటూరు ప్రాంతం రాజధానికి అనుకూలం కాదని, వరదలకు ఆ ప్రాంతం మొనకకు గురవుతుందని అందుకనే వైజాగ్ ప్రాంతాన్ని రాజధాని ప్రాంతంగా జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేస్తే దాన్ని తుంగలో తొక్కే విధంగా చంద్రబాబు నాయుడు ప్రణాళిక చేపట్టారు అన్నారు. ప్రస్తుతం ప్రకృతి కన్నెర్ర చేసి చంద్రబాబు నాయుడుకి మరోసారి ఆ అనుభవం గుర్తొచ్చేలా దేవుడు చేశాడని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన మాటలను గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు ఆయన చెప్పిన అబద్ధాలను గుర్తు చేసుకుంటూ జగన్మోహన్ రెడ్డిని మోసం చేశామనే బాధతో ప్రజలు ఉన్నారని తెలిపారు. కనుక రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే అందరూ అభినందిస్తారని, అభివృద్ధి చేయలేకపోగా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాజకీయాలు చేసే కుట్రపూరితమైనటువంటి వ్యవహారాలు చంద్రబాబు నాయుడు ఆయన అనుచరులు చేపట్టడం దారుణం అన్నారు. ప్రజలే చంద్రబాబు నాయుడుకి బుద్ధి చెబుతారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు. ఇకపోతే కావలి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు తన కాలంలో చేపట్టామని, ప్రస్తుత ఎమ్మెల్యే వాటిపై విమర్శలు చేయడం, వారి అనుచరుల ద్వారా చేయించడం, వ్రాయించడం తగదన్నారు. కావలి అభివృద్ధి ఎలా చేయాలో తన కాలంలో ప్రణాళికలు సిద్ధం చేశామని, అదేవిధంగా ప్రస్తుతం మీరు చేసి చూపాలని తెలిపారు. పట్టణంలోని ట్రంక్ రోడ్డు ముసునూరు నుంచి మద్దూరుపాడు వరకు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలన్నారు. అలాగే తుమ్మలపెంట రోడ్డు, వైకుంటపురం బ్రిడ్జి అవి కూడా పూర్తిచేసి ప్రజలకు అందించాలని సూచించారు. అవన్నీ కూడా వైసిపి కాలంలోనే మంజూరైన పనులని గుర్తు చేశారు. ఏదేమైనప్పటికీ కావలిని అభివృద్ధి చేయడమే తమకు ముఖ్య ఉద్దేశమని అందుకు తాము ప్రస్తుత ఎమ్మెల్యేకు సహకరిస్తామన్నారు. ఈ సమావేశంలో కావలి పట్టణ కన్వీనర్ కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని గుర్తించిన కమిషనర్

నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘిస్తూ జరిగే నిర్మాణాలను ప్రారంభ స్థాయిలోనే ఆపేయాలని కమిషనర్ సూర్యతేజ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మాగుంట లే అవుట్, ముత్యాల పాలెం తదితర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న ఒక భవన నిర్మాణాన్ని కమిషనర్ పరిశీలించి నిర్మాణ అనుమతులను తనిఖీ చేశారు. అనుమతుల మేరకు నిర్మాణ పనులు జరుగుతున్నాయా అని కమిషనర్ విచారించి, సిబ్బందితో కొలతలు వేయించారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడుతూ అనుమతుల మేరకు మాత్రమే నిర్మాణాలు జరిగేలా క్రమంతప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించిన వారి వివరాలను కార్యాలయంలో అందజేయాలని, వారందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం స్థానిక పరిసరాలను పరిశీలించిన కమిషనర్, ఖాళీ స్థలాల్లో "ఇచ్చట చెత్త వేయరాదు. జరిమానా విధించబడును" అన్న సూచికలను చెత్త వేస్తున్న వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని శానిటేషన్ విభాగం సిబ్బందిని ఆదేశించారు.

ముత్యాలపాలెం ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును కమిషనర్ సందర్శించి తాగునీటి నాణ్యతను తనిఖీ చేశారు. క్రమంతప్పకుండా తాగునీటి నాణ్యతను పరిశీలించాలని సిబ్బందికి సూచించారు.

అనంతరం మాగుంట లే అవుట్ లోని కృష్ణపట్నం పోర్టు నిర్వహణలోని పార్కును సందర్శించి వసతులను పరిశీలించారు. పార్కు పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను ప్రతిరోజూ చేపట్టాలని శానిటేషన్ విభాగం వారిని కమిషనర్ ఆదేశించారు.

జగన్మోహన్ రెడ్డిపై ఇంటూరి నాగేశ్వరరావు ఫైర్

కందుకూరు (మనం న్యూస్): తిరుమల ఆలయ పవిత్రతను జగన్ మంటగలిపారని శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఈ విషయంలో మాట్లాడే నైతిక హక్కు జగన్ కు లేదని – జగన్ కు, వైసీపీ నేతలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, లడ్డు వివాదంపై సీబీఐ విచారణ కోరాలని , గుడి, మసీదు, చర్చి ఏదైనా మాకు సమానమేనని అన్ని మతాల దేవుళ్లను, వారి సంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఉందని కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరావు పేర్కొన్నారు. గురువారం కందుకూరు మున్సిపాలిటీ 7వ వార్డు, విక్కిరాలపేట రోడ్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల కొండపై కల్తీనెయ్యి వ్యవహారంలో స్థానిక వైసిపి ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. టీటీడీ ఆచారాలు, భక్తుల నమ్మకాలతో ఆటలాడొద్దని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, టీటీడీ వ్యవస్థను గాడిలో పెట్టి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని నాగేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, 7వ వార్డు టిడిపి అధ్యక్షుడు గౌస్ బాషా, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఘట్టమనేని హరిబాబు, ఉన్నం భాస్కర్, జనసేన నాయకులు మదన్, సిగా తిరుపాలు, వార్డు నాయకులు రూబీ, షేక్ మున్నా, ఫిరోజ్, షేక్ సలాం, ఖాదర్ వలీ, ఖాదర్, ఖలీల్, హఫీజ్, భాషావలి, నజీర్, మసూద్, జహీర్, జమీర్, 6వ వార్డు అధ్యక్షుడు అహ్మద్ బాషా, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఉత్తర కాలువకు నీటి విడుదల ద్వారా రైతాంగం వెతలు తీరనున్నాయి

దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి

నెల్లూరు, మనం న్యూస్:సోమశిల ప్రాజెక్ట్ నుండి ఉత్తర కాలువ కు నీటి విడుదల ద్వారా జిల్లాలోని రైతాంగం వెతలు తీర నున్నాయని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

గురువారం సాయంత్రం సోమశిల గ్రామస్తుల హర్షాతిరేకలు మధ్య మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సోమశిల ప్రాజెక్ట్ నుండి ఉత్తర కాలువ కు నీరు విడుదల చేశారు. తొలుత పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం నేరుగా సోమశిల ప్రాజెక్ట్ కు చేరుకుని, పంపు హౌస్ వద్ద పూజాధికాలు నిర్వహించి ఉత్తర కాలువ కు నీరు అందించే స్విచ్ ఆన్ చేశారు. అనంతరం మంత్రి రామ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఆత్మకూరు , ఉదయగిరి, కావలి నియోజకవర్గ రైతులకు సాగునీటితో పాటు త్రాగునీటితో ప్రజల దాహర్తిని తీర్చే%శీ%దుకు ఉత్తర కాలువ కు నీరు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.జిల్లా రైతాంగ సమస్యలను తాను, తన సహచర మంత్రివర్యులు పొంగూరు నారాయణ తో కలసి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసిన మీదట, తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టు లో 53.5 టి యం సి ల నీరు నిల్వ ఉందని, ఇన్ ఫ్లో 20 వేల క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. ప్రస్తుతం ఉత్తర కాలువ ద్వారా 200 క్యూసెక్కుల నీరు విడుదల చేసామని, నీటి పరిమాణాన్ని బట్టి, కాలువ కెపాసిటీ మేరకు పెంచుతామన్నారు. రెండు రోజుల్లో ఆత్మకూరు రిజర్వాయర్ కు చేరిన నీరు అనంతరం రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. ఈ ప్రాంత త్రాగునీటి అవసరాలు తీరడంతో పాటు ఉద్యానవన పంటలు సాగుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా గతంలో వచ్చిన వరదలకు అమ్మవారి ఆలయం మునిగిపోయి కలత చెందిన ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు 12 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో సోమేశ్వరాలయాన్ని పునః నిర్మాణం చేస్తామన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడే విధంగా, ఆగమ శాస్త్ర నియమానుసారం ఈ దేవాలయ నిర్మాణం జరుగుతుందన్నారు. అదేవిధంగా సోమశిల ప్రాజెక్టు పరిధిలో ఎకోటూరిజం ప్రాజెక్టు అభివృద్ధి చేసేందుకుగాను ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఎకోటూరిజం ద్వారా ఈ ప్రాంత యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్ డి ఓ మధులత ,సోమశిల ప్రాజెక్టు ఎస్ ఇ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్

నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలోప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రైల్వే లైన్స్, నిర్మాణాల కోసం చేపట్టిన భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో జిల్లాలో జాతీయ రహదారులు, రైల్వే లైన్ లు, ప్రాజెక్టుల భూసేకరణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. రైతుల నుండి సేకరించిన భూములకు బిల్లులు చెల్లించాలన్నారు. రైతులకు బిల్లులు చెల్లించిన వెంటనే భూములు ఆధీనంలో కి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగులోఉన్న భూసేకరణ ప్రతిపాద నలు వెంటనే కలెక్టరేట్ కు పంపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్, కందుకూరు సబ్ కలెక్టర్ పూజా, నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి సీనా నాయక్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ పద్మావతి, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.కె.చౌదరి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ డి.వి.రమణ,తెలుగు గంగా ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీవ్ కలెక్టర్ విద్యాసాగర్, సోమశిల ప్రాజెక్ట్ ఎస్.ఇ రంగ బాబు,జిల్లా ఉద్యాన వన అధికారి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 26: కావలిలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్న శ్రవణ్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు శ్రావన్ ను కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో గాయపడి కావలి ఏరియా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న భారత్ టుడే న్యూస్ రిపోర్టర్ దామెర్ల శ్రావణ్ కుమార్ ని పరామర్శించిన కావలి నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

మాదకద్రవ్యాలను రవాణా చేస్తే కఠినచర్యలు: సిఐ బాబి

నాయుడుపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ : మాదకద్రవ్యాలను ఎవరైనా రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ బాబి హెచ్చరించారు. గురువారం తిరుపతి జిల్లా నాయుడుపేటలో గంజాయి అక్రమ రవాణా చేసే ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ బాబి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పెద్దబయలు మండలం బల్లపురాయి గ్రామానికి చెందిన వంతాల వెంకట్రావు అనే వ్యక్తి గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి ఇతర రాష్ట్రాలకు వెంకట్రావు గంజాయిని తరచుగా తరలించే వారని తెలిపారు. వాహనాలు తనిఖీలు చేపడుతున్న క్రమంలో వెంకట్రావు పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన వెంకటరావు వద్ద నుంచి దాదాపు నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదుపులోకి తీసుకున్న వెంకట్రావు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఎవరైనా సరే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మాదకద్రవ్యాలను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది మురళి తదితరులు ఉన్నారు.

చంద్రబాబు నాయుడు కు మంచి బుద్ధి ప్రసాదించాలని

ఆలయాలలో పూజలు నిర్వహించాలి

కందుకూరు (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఈ నెల 28వ తేదీన కందుకూరు నియోజకవర్గం లోని అన్ని పంచాయతీలలో, పట్టణంలో ని ఆలయాలలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పూజలు నిర్వహించాలని కందుకూరు వైసీపీ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని హిందువులకు భక్తి, విశ్వాసం, నమ్మకం కలిగిన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని కూడా తన రాజకీయ లబ్ధి కోసం వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కి నైవేద్యంగా అందించే లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని ఆరోపించి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. లడ్డులో కలిపే నెయ్యిలో జంతువుల నూనె కలిసినట్లు విష రాజకీయాలకు చంద్రబాబు నాయుడు తెరతీసారని దుయ్యబట్టారు .గత ప్రభుత్వ హయాంలో నెయ్యి ట్యాంకులను పరీక్షించిన తరువాత వాడేవారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత లడ్డు ప్రసాదంలో కలిపే నెయ్యి కలుషితమైందని కుట్రపూరితంగా గత ప్రభుత్వంపై నేరం మోపే విధంగా ఆరోపిస్తున్నారని ఎద్దేవ చేశారు. అత్యంత శక్తివంతమైన శ్రీ వెంకటేశ్వర స్వామి జోలికి వెళితే వారిని ఆ భగవంతుడు తప్పక శిక్షిస్తాడని విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు కోరుతుంటే వారి దృష్టిని పక్కకు మళిం చాటానికే దైవంతో రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నియోజవర్గంలోని అన్ని ఆలయాలలో పూజలు నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేస్తే వైఎస్సార్ సీపీ అధికారం లోకి రావడం ఖాయం

వైఎస్సార్ సీపీ నగర ఇన్చార్జి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు రాంజీ నగర్ లోని తన కార్యాలయంలో నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని , అందుబాటులో ఉన్న నగర నియోజకవర్గ కార్పొరేటర్లు కలిసి స్థానిక సమస్యల గురించి గురువారం చర్చించారు.ఈ సమావేశానికి 46 వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు మహేష్,13 వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున,42 వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా,45 వ డివిజన్ ఇంచార్జ్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి 8 వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షి దేవి,50 వ డివిజన్ కార్పొరేటర్ గుంజి జయలక్ష్మి, తదితరులు కలిశారు . నెల్లూరు నగర నియోజకవర్గానికి సంబంధించి పార్టీ బలోపేతంపై పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి వారు చర్చించారు .కార్పొరేటర్లు వారి వారి డివిజన్ లలో ప్రజలకు అందుబాటులో ఉండాలని,ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న వాటి పరిష్కార దిశగా పోరాటం సాగించాలని నిర్ణయించారు.అలాగే కార్యకర్తలకు కూడా ఎలాంటి కష్టం వచ్చినా.. పార్టీ అండగా ఉంటుందన్న భరోసా కల్పించాలని సూచించారు.ఈ ఐదు సంవత్సరాలు కష్టపడి పనిచేస్తే కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.

బాక్స్ టైప్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్ ఎక్స్ టెన్షన్ నిర్మాణం కోసం వినతి

నెల్లూరు, మనం న్యూస్ : నేషనల్ హైవేస్ కార్యాలయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.కే. చౌదరి ని గురువారం కలిసి, సుందరయ్య కాలనీ హైవే జంక్షన్ వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జ్ (అండర్ పాస్), సర్వీస్ రోడ్ ఎక్స్ టెన్షన్ నిర్మాణం కోసం టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ప్రాజెక్ట్ డైరెక్టర్, త్వరితగతిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపిస్తాం అన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.కే. చౌదరి పై కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ తల్లి మొక్కు చెల్లించుకున్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు, మనం న్యూస్: వెంకటగిరి శ్రీ పోలేరమ్మ తల్లి జాతర సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమ్మవారిని దర్శించకుని సారె సమర్పించారు. లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నికల్లో గెలిపించమని గత ఏడాది అమ్మవారిని కోరుకున్నాను అని , శ్రీ పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో భారీ మెజార్టీతో విజయం సాధించాను అని అన్నారు. శ్రీ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలతో పాటు ఎన్డీఏ ప్రభుత్వానికి ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిపించి పంటలు బాగా పండేలా కరుణించాలని వేడుకున్నాను అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

ఎమ్మెల్యే కోటంరెడ్డి జన్మదిన సందర్భంగా బారాషహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బారా ష హీద్ దర్గా లో ముస్లిం మైనారిటీలు ప్రార్థన లుచేశారు. ఆ తరువాత అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ సమీ హుస్సేన్ని, షం షు ద్దీన్ ,సాబీర్ ఖాన్, హాజరత్ అబూబకార్ ,చిన్న మస్తాన్,జీలని, ఆసీఫ్ బాషా, ఖాదర్ బాషా, చాణిక్యపురి మస్తాన్, అబ్దుల్ రసూల్, రియాజ్, మునీర్, కరిముల్లా,సత్తార్,బషీర్, మీరా,దావూద్, యాకుబ్ మౌలాలి,వాజిద్, రహంతుల్లా,అంజాద్,జాహీద్,ఫయాజ్,సికిందర్,ముస్తాఖ్, హుస్సేన్,అబ్దుల్ రజాక్,ఆరీఫ్, రఘు,సుబాష్, లక్ష్మిరెడ్డి, చిపినాపి రవి,పాల్గొన్నారు.

మాగుంట పార్వతమ్మను ఈ పరిస్థితుల్లో చూడటం బాధగా ఉంది.

నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్

నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లో గల మాగుంట నివాసంలో పార్వతమ్మ భౌతిక కాయానికి నెల్లూరు పార్లమెంట్ టీడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ గురువారం నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మాగుంట పార్వతమ్మ మరణం తీరని లోటు అని సొంత కుటుంబంలో పెద్దమనిషిని కోల్పోయినంత బాధగా ఉందని అన్నారు. మాగుంట పార్వతమ్మ ఎనలేని ప్రజా సేవ చేశారని ప్రజా సేవలో ఆమెకు ఎవరూ సాటిరారు అన్నా రు. మంచినీళ్లు దొరకడం కష్టంగా ఉండే రోజుల్లో సొంత వాహనాల్లో మంచి నీటి సరఫరా చేశారు అని అన్నారు. మాగుంట కుటుంబానికి మా కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయని పార్వతమ్మను ఈ స్థితిలో చూడటం బాధగా ఉందని అన్నారు. పదిమందికి భోజనం పెట్టిన మహాతల్లి పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలనివారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నా రు.

జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి తో భేటీ అయిన నగర నియోజకవర్గ ఇన్చార్జి, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని గురువారం వారి నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై ఇరువురు చర్చించారు.